# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 17, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదు



జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

16లో..




2 లో..

## ఆరు గ్యారంటీల అమలులో

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

- రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు
- తూతూ మంత్రంగా పసుపు బోర్డు ఏర్పాటు చేశారు
- బిజెపి కాంగ్రెస్ మోసపూరిత దానాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి
- బిఆర్ఎస్ విజయోత్సవ సభకు భారీగా తరలిరావాలి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : ఆరు గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు..జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా బిఆర్ఎస్ కార్యకర్తలతో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించడం ప్రజలు మోసం చేయడం తప్ప తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లకు బెదిరింపులు, మోసం చేయడం కొత్త కాదుతెలంగాణ ఇస్తాని చెప్పి 2004లో మోసం చేసిన కాంగ్రెస్... ఇప్పుడు మళ్లీ ప్రజలను మోసం చేస్తోంది అన్నారుఉచిత బస్సు ఇచ్చామని చెబుతున్న కాంగ్రెస్ మహిళల ఆత్మగౌరవాన్ని..

16 లో..

రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో మెగా హెల్త్ క్యాంప్..

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



## పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల

# తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డ్స్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఈ మెగా వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.



2 లో..

## సన్నాలు.. దొడ్డు రకం ధాన్యాలను

# వేరే వేరుగా తూకాలు వేయాలి..

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో గత వారం రోజులుగా వేసంగి వరిధాన్యాన్ని రైతులు వ్యవసాయ సహకార సంఘాలకు, ఐకెపి కేంద్రాలకు వ్యవసాయ మార్కెట్‌లకు ఇప్పుడిప్పుడే కుప్పలు, తెప్పలుగా తీసుకువస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అధికారులు హుజురాబాద్ వ్యవసాయ కమిటీ ఆవరణలో తుమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి, కొనుగోళ్ల తీరును ఎలక్ట్రానిక్ కాంటాల తూకం..

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం





### మొదటి పేజి తరువాయి..

దెబ్బతీస్తున్నదనీ,ఉచిత బస్సు సౌకర్యాన్ని ఇచ్చి బస్సుల సంఖ్య పెంచకపోవడం వల్ల సీట్లు దొరకని పరిస్థితి నెలకొందనీ మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉచిత బస్సు ఇచ్చాం కానీ బంగారం మాత్రం ఇవ్వమని రేవంత్ రెడ్డి అనడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారనీ పేర్కొన్నారుఒక బస్సు ఇచ్చి బంగారాన్ని తుస్సు చేశారురుణ మాఫీ, రైతు భరోసా 50 శాతం మందికి ఇంకా రానేలేదు. అన్నారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలనీ బీజేపీ మోసపూరిత విధానాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ పేర్కొన్నారుపసుపు బోర్డును తూతూమంత్రంగా ఏర్పాటు చేశారు కానీ చట్టబద్ధత కల్పించలేదు అన్నారు దాంతో పసుపు బోర్డుకు బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదని ఆవేదన వ్యక్తం చేశారుపసుపు ధరలు పడిపోతే బోర్డు నుంచి డబ్బులు ఇస్తామని కేంద్ర హోం శాఖకు సంబంధించిన మంత్రి బండి సంజయ్ చెప్పారుమరి పసుపు ధరలు పడిపోతే బోర్డు నుంచి రైతులకు డబ్బులు ఇచ్చారా అని పేర్కొన్నారురెండు కోట్ల ఉద్యోగాలు, బోర్డుకు చట్టబద్ధత, మనిషికి 15 లక్షలు ఏమయ్యాయని అడిగితే ఎంపీ అర్వింద్ పిచ్చి మాటలు మాట్లాడుతారు ఎందుకని పేర్కొన్నారుఅంతకు మించి ప్రజలకు పనికి వచ్చే మాటలు మాట్లాడిన దాఖలాలు లేవురాష్ట్రం నుంచి 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు.. అయినా కేంద్రం బడ్జెట్ లో తెలంగాణ 8 రూపాయలు కూడా ఇవ్వలేదనీ పేర్కొన్నారుఇతర పార్టీలు చెప్పే మాయమాటల గురించి ప్రజలకు చెప్పాలి అన్నారుప్రతీ గ్రామ కమిటీలో ప్రతీ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలి , అని పేర్కొన్నారు.రజతోత్సవం గుజాబీ పండగ మాత్రమే కాదు... ఇది తెలంగాణ ప్రజల పండగ అని పేర్కొన్నారు తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటడానికి కేసీఆర్ పార్టీ పెట్టారు తెలంగాణ ప్రజపేర్కొన్నారు గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు బీఆర్ఎస్ పార్టీ పెట్టకముందు తెలంగాణ యాస మాట్లాడే పరిస్థితి లేకుండే ది అన్నారు2001 నుంచి ఎన్నో అవమానాలు, కష్టాలను భరించి నిలబడింది బీఆర్ఎస్ పార్టీ అన్నారుబీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం వల్లనే 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నారు తెలంగాణ ఏర్పాటు చేస్తామని 2004లో హామీ ఇచ్చిన కాంగ్రెస్... అరిగోస పెట్టింది అందరికీ తెలుసన్నారు కేసీఆర్ దీక్ష చేయడంతో దిగొచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటును ప్రకటించింది అని పేర్కొన్నారు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, ఎంపీ అర్వింద్ కలిసిమెలిసి ఢిల్లీతో తిరుగుతున్న వార్తను టీవీల్లో చూశాను ఇప్పుడు సంజయ్యే పార్టీలో ఉన్నడో తెలియదు అన్నారు సంజయ్ బీజేపీలో చేరారా లేదా కాంగ్రెస్ లో చేరారా అన్న అనుమానం వచ్చింది ప్రజలేమనుకుంటున్నారో తెలియదు అన్నారు సంజయ్ ఒక సారి సీఎం రేవంత్ రెడ్డితో... మరొక సారి బీజేపీ వాళ్లతో కనిపిస్తారు అని ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో తెలియక ప్రజల్లో అయోమయం నెలకొంద నీ పేర్కొన్నారు జగిత్యాలకు నిధులు తీసుకురావడంతో ఎమ్మెల్యే సంజయ్ విఫలం అయ్యారని పేర్కొన్నారుఎల్ఎమ్మెల్యే సంజయ్ ని గ్రామ గ్రామానా నిలదీయాలి పేర్కొన్నారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేశామని కేసీఆర్ దీక్షతో తెలంగాణ సాధించుకున్నామన్నారు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని అభివృద్ధి తో పాటు రోడ్లు చెరువులు కుంటలు ప్రాజెక్టుల నిర్మాణం తాగు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దేనన్నారు.ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు మాజీ సీఎం కేసీఆర్ తాగు, సాగు నీటికి తెలంగాణలో ఎలాంటి డోకా లేకుండా చేశాడని పేర్కొన్నారు అంతే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు,మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రజలు అనేక రమాకాల సమస్యలు ఎదుర్కొన్నారని నీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం రోడ్లు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయడం కొత్త ప్రభుత్వం కార్యాలుయాలు ఏర్పాటు చేయడం ఇలా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. మాజి జెడ్పి చైర్మన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ నూతన రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని కవితక్క నాయకత్వంలో జగిత్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు ఈనెల 27 నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని పేర్కొన్నారు. సమావేశ అనంతరం కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డు సమీపంలో ఈనెల27 జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్ వేసిన ఎమ్మెల్సీ కవిత .ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కొరుగంటి రమణారావు, బాబు రెడ్డి గట్టు సతీష్, వల్లెం మల్లేశం, వెంకటేశ్వరరావు, ఇతర పాల్గొన్నారు







# సన్నాలు.. దొడ్డు రకం ధాన్యాలను వేరే వేరుగా తూకాలు వేయాలి..



యంత్రాల పనితీరును, తేమ యంత్రాలను పరిశీలించారు.రైతులు పండించిన సన్నరకం వరిదాన్యాన్ని కల్లాల వద్ద సన్నాల కొనుగోళ్లు, దొడ్డురకం ధాన్యాలను వేరేవేరుగా ఏర్పాటు చేసి తూకాలు వేయాలని కలెక్టర్ ఆధేశించారు. సేకరించిన వరిధాన్యాన్ని, దాని వివరాలను సేకరించి, సిఎంఆర్ (కస్టం మిల్లింగ్‌కు) పంపే ధాన్యం వివరాల రిజిస్ట్రర్లు పారదర్శకంగా, పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ధిష్ట తేమ శాతానికి రాగానే రైతుల నుండి సంబంధిత సహాకారం సంఘం అధికారులు కొనుగోళ్ళు చేయాలని సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపాలని కలెక్టర్ ఆధేశించారు. రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, కోతలు లేకుండా నిబంధనలకు లోబడి కొనుగోళ్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆకాల వర్షాలు అనుకోకుండా వచ్చే ప్రమాదం పొంచి ఉందని, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో ఆకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆధేశించారు. మార్కెట్‌కు తీసుకువచ్చిన వరిధాన్యాన్ని 48గంటల్లోగా ధాన్యం తూకాలను వేయించి, డబ్బులు రైతుల ఆకౌంట్‌లలో పడే విధంగా ఆన్‌లైన్‌లలో నమోదు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మండుతున్న ఎండలతో రైతాంగానికి, రైతు కూలీలకు వడదెబ్బ సోకే ప్రమాదం పొంచి ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు, ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, తహసిల్దార్ కనకయ్య, ఎంపిడివో సునీత, ఎడిఎ సునీత, మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్య, ఎఈవో సౌమ్య, ధాన్యం కొనుగోలు సెంటర్‌ల ఇంచార్జిలు రమేష్, వివేక్‌లతో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.



# నేషనల్ సెమినార్ కరపత్రము ఆవిష్కరణ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈనెల 21న జరిగే నేషనల్ సెమినార్ కరపత్రాన్ని బుధవారము ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ , ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ మరియు అధ్యాపకులు ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. జాతీయ సదస్సు విద్యా మరియు పరిశోధనా రంగంలో కృత్రిమ మేధస్సు యొక్క ఉపయోగాల గురించి ఒక రోజు సెమినార్ నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. సెమినార్లో వివిధ రాష్ట్రాల నుండి డిగ్రీ మరియు యూనివర్సిటీ స్థాయి అధ్యాపకులు పేపర్ ప్రెజెంటేషన్, ప్యానల్ డిస్కషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ జరుగుతుందని వివరించారు. కృత్రిమ మేధస్సులో శిక్షణ ఇవ్వడానికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ నుండి ప్రొఫెసర్ల బృందం కళాశాలకు రానున్నట్లు వెల్లడించారు. అదే కాకుండా హంట్ మెట్రిక్ నుంచి సీఈవో అయూబ్ షేక్ హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందంలో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ జయప్రదం చేసేందుకు సైనికుల్లా పని చేయాలి

### మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త:



వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంకు సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా బుధవారం ఎన్టీపీసీ పట్టణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గులాబీ జెండాతోనే సాధ్యమైందన్నారు. బిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయ కుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిరదని, అధికారం కోల్పోయిన ప్రజల వెంటనే ఉంటుందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజలను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కెసిఆర్, బిఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి రామగుండం నియోజక వర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలిరావాలని కోరారు. ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షులు బుర్ర శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, మాజీ కార్పొరేటర్లు ఎన్‌వి.రమణా రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, నాయకులు దాసరి ఆనంద్, ధరణి పోశం, రంగు దుర్గాప్రసాద్, మామిడాల రాము, కొండు రమాదేవి, లెక్కల సరళ, శాంతక్క తదితరులున్నారు.

# అభ్యర్థులు ఆర్మీ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### గోదావరిఖని ఎసిపి మడత రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సూచించారు. గోదావరిఖని సిఇఆర్ క్లబ్‌లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణలో భాగంగా స్టడీ మెటీరియల్‌ను బుధవారం



గోదావరిఖని ఎసిపి మడత రమేష్, వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్‌లోకి రిక్రూట్‌మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, దేహదారుఢ్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టేడియంలో ర్కిటెర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాత పరీక్షల కోసం శిక్షణ ఇస్తామన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాధించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు.

# జమ్మికుంట రోడ్లపై రక్తపు చారలు.. 24గంటల్లో ఆక్సిడెంట్ రెండు ప్రమాదాలు..

### -ఒకరి మృతి
### -మరొకరు చావు బ్రతుకుల్లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గడిచిన 24గంటల్లో రోడ్డు ప్రమాదాల వల్ల పట్టణ రోడ్లు రక్తపు చారలతో చూపరులను కంటతడి పెట్టిస్తున్నాయి. మంగళవారం ఆర్‌వోఆర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు డిసిఎం టైర్ కింద పడి చితికి మృత్యువాత పడగా, 24గంటలు గడవకముందే బుధవారం హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వస్తున్న పెరుమాండ్ల సుధాకర్‌గౌడ్ ద్విచక్ర వాహనాన్ని మొక్కజొన్న బస్తాల లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ బైకు ఢీకొట్టిన ఘటనలో రక్తపు మరకల్లో పడిపోయిన సుధాకర్ చావుబ్రతుకుల మధ్య వరంగల్ ఆసుపత్రిలో కొన ఊపిరి కొట్టుమిట్టాడుతున్నారు. మంగళవారం మద్యాహ్నాం ఎలక్ట్రిక్ బైక్‌పై వెళ్తున్న జమ్మికుంట పట్టణం దుర్గాకాలనీకి చెందిన పురంశెట్టి తిరుపతి ద్విచక్ర వాహనాన్ని డిసిఎం వ్యాన్ ఢీకొట్టడంతో తల మొండేం నుజునుజ్జైన సంఘటన జమ్మికుంట వాసులను కంటతడి పెట్టించింది. ఆ సంఘటన నుండి



కోలుకోకముందే పట్టణానికి చెందిన శాలవాడకు చెందిన సుదాకర్ గౌడ్ వాహానాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో రక్తపు మరకల్లో పడిపోయాడు. ఈ వరుస ప్రమాదాల సంఘటనలపై జమ్మికుంట సిఐ వరంగంటి రవి బాధితుల కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

#### పోలీసుల నిఘా కరువు..

జమ్మికుంట పట్టణం వ్యాపార కేంద్రం కావడంతో, నిత్యం సుమారు వంద గ్రామాల నుండి వేలాది మంది వివిద అవసరాల కోసం వస్తు, పోతుంటారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ పనిదినాలలో పట్టణంలోని పూరవీదులు జనసంద్రోహంతో దర్శనమిస్తుంటాయి. రామభద్ర వంతెన మీదుగా జమ్మికుంటకు పర్కాల, చిట్యాల మీదుగా, కమలాపూర్ మీదుగా జమ్మికుంటకు, వీణవంక మీదుగా జమ్మికుంటకు, హుజురాబాద్ మీదుగా జమ్మికుంటకు, కోరపల్లి మీదుగా జమ్మికుంటకు వందల సంఖ్యలో వాహానాలు వస్తు, పోతుంటాయి. వాహానాల అతివేగం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, పట్టణ ఆర్‌వోబి వంతెనపై గడిచిన ఆరు మాసాల కాలంలో రెండు ప్రమాదాలలో ఇద్దరు మృత్యువాత పడ్డారని పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా, గత 15రోజులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన కొంత మంది యువకులు రాత్రి 8గంటల నుండి 11-12 గంటల వరకు జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం నుండి ఇందిరానగర్- శాలపల్లి వరకు బైక్ రేసింగ్ నిర్వహిస్తుండడంతో వచ్చి, పోయేవారు తీవ్ర భయబ్రాంతులకు గురవుతున్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు. మంగళవారం రాత్రి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో కొంత మంది యువకులు బైకులతో స్టంట్ చేయడం మైదానానికి నడకకోసం వచ్చేవారిని తీవ్ర భయబ్రాంతులకు గురైనట్లు ఆందోళన వ్యక్తం చేసారు. పట్టణ పోలీసులు రద్దీగా ఉండే కూడళ్ల వద్ద కనీసం హోంగార్డులనైన పెట్టి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జమ్మికుంట పట్టణ వాసులు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.




## ఉద్యోగం రావడం లేదని యువతి ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పవర్‌హౌస్ కాలనీకి చెందిన చుంచు ప్రత్యూష (26) అనే యువతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని వన్‌టౌన్ ఎస్ఐ ఎల్.భూమేష్ తెలిపారు. ఎంకామ్ చదివిన ప్రత్యేష ప్రభుత్వ ఉద్యోగాలకు పరీక్షలు వ్రాసిన జాబ్ రాకపోవడంతో మనస్థాపం చెంది మంగళ వారం రాత్రి 8గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల షెడ్ పైపుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, ఆమె తండ్రి తండ్రి చుంచు విఠల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వేములవాడ పట్టణంలోని లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 50మంది పోలీసులతో వేములవాడ పట్టణంలోని లాడ్జిలలో తనిఖీలు చేపట్టారు ఈ క్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లాడ్జిలలో ఎలాంటి ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మరియు లాడ్జిలకు వచ్చే యాత్రికుల వద్ద సరైన గుర్తింపు కార్డులు తీసుకోవాలని మరియు వారి సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేయాలని ఇన్స్పెక్టర్ సూచించారు.

## క్యాన్సర్ వ్యాధితో చందుర్తి వైద్యాధికారి మృతి

చందుర్తి,ఏప్రిల్ 16: ప్రభాతవార్త:




చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కే. వేదా చారి (35) గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయన స్వగ్రామం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురజాల గ్రామం కాగా జిల్లాలోని పలు ఆసుపత్రిలో సేవలందించి చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి పోస్టింగ్ లో మూడు మాసాల క్రితం విధుల్లో చేరాడు, మండల ప్రజలతో మమేకమై విధులు నిర్వహించారు, వైద్యాధికారి వేదాచారి మృతి పట్ల మండల వైద్య సిబ్బంది, మండల ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## మాజీ కౌన్సిలర్ పై దాడి..?

కోరుట్ల, ప్రభాతవార్త:

పట్టణంలోని సి ప్రభాకర్ గ్రంథా లయం ప్రాంతంలో గల గౌతమ్ మోడల్ స్కూల్ వద్ద ఓ ఇంటి నిర్మాణం విషయంలో తరచు అడ్డుపడుతున్నారన్నా నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ పై దాడికి పాల్పడిన ఘటన బుధవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చోటుచేసుకుంది. ఓ ఇంటి నిర్మాణ విష యంలో ఇంటి నిర్మాణం చేపడుతున్న యాజమాన్యులకు ఓ మాజీ కౌన్సిలర్ అడ్డుపడుతున్నారు. ఈ క్రమంలో బుధ వారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ తో పాటు ఇంటి నిర్మాణ యాజమాన్యాలు ఎదురుపడగా తన ఇంటికి ఎందుకు అడ్డుపడుతున్నాడని ప్రశ్నించగా వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఆ కౌన్సిలర్ పై దాడి చేశారు. ఈ దాడి జరిగిన నేపథ్యంలో ఇరువురు స్థానిక పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నట్లు సమాచారం..?

## చందుర్తి ఏఎస్సై జిల్లా హెడ్ క్వార్టర్ కు అటాచ్డ్

చందుర్తి,ఏప్రిల్ 16: ప్రభాతవార్త:

చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై గా విధులు నిర్వహిస్తున్న సతీష్ ను బుధవారం జిల్లా హెడ్ క్వార్టర్స్ కు అటాచ్డ్ చేసినట్లు తెలిసింది. గతంలో ఇక్కడే హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనేక ఆరోపణలతో ఇల్లంతకుంట ఠాణా కు బదిలీ చేశారు. తిరిగి చందుర్తి పోలీస్ స్టేషన్ కు ఏఎస్సై గా ప్రమోషన్ పై వచ్చారు.గత వారం క్రిందట విందు చేసుకొని ఠానాలో విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలకు తోడు పోలీస్ స్టేషన్ కు వచ్చే వారని మాజీ ప్రజా ప్రతినిధుల సహకారంతో రావాలని ఆదేశించినట్లు తెలిసింది, ఏది ఏమైనా పోలీసు ఉన్నత అధికారులు ఏఎస్సై సతీష్ ను హెడ్ క్వార్టర్స్ కు అటాచ్డ్ చేశారు. కాగా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు వివరణ కోరగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అటాచ్డ్ చేసిన మాట వాస్తవమేనని తెలిపారు.

# బాధిత కుటుంబాలకు చెన్నమనేని వికాస్ పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త.

కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు బుధవారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ, గంభీర్పూర్ గ్రామానికి చెందిన గట్ల అంజయ్య కుమారుడు, తాండ్రియాలలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఇందూరి శ్రీకాంత్, ఇప్పపెల్లిలో మృతిచెందిన బద్దం నాగిరెడ్డి, గురువందుల దేవక్క కుటుంబాన్ని పరామర్శించిన ఆయన దేవక్కా కుటుంబానికి ఆర్థిక సాయం అందించి, కుతూరు చదువుకు తమవంతు కృషి చేస్తామని చెప్పారు. పోతారం గ్రామానికి చెందిన అల్లే లావణ్య, నాగెల్లి రాజమల్లయ్య కుటుంబాన్ని, కథలాపూర్ మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పల్లికొండ అజయ్, ఆకుల శ్రుతి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుంపేటకు చెందిన దండిక లింగం గాయపడగా ఆయనను పరామర్శించారు. సిరికొండలో సుద్దాల మల్లమ్మ, బుచ్చిరాజు ఇల్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు ధ్వంసం అవ్వగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు . దులూరులో అనారోగ్యంతో మరణించిన పూంద్ర జలపతి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కంటే సత్యనారాయణ, దశరథరెడ్డి, బండ అంజయ్య, పాలెపు నరేష్, ధర్మపురి జలంధర్, రాజమల్లయ్య, గట్ల అశోక్, మ్యకల రాజేష్, ప్రణయ్, సాయిరెడ్డి, పిడుగు ఆనందరెడ్డి, యాటకర్ల అశోక్, నరేందర్, దేవరాజం, నాయకులు కథలాపూర్ మహేష్, ప్రతాప్, చిలుముల శ్రీను, బైకని రాజు, సునీల్, జీవన్, నరెడ్ల రవి, ప్రమోద్, కిషోర్, వీరేందర్, శ్రీకర్, గణేష్, ప్రణీత్, శ్రీకాంత్, రాజేష్, శివ, శ్రీహరి, రవి, వెంకటేష్, గణేష్, నితిన్, కమలాకర్, గంగాధర్, గండ్లోజు స్వామి, ప్రసాద్, విష్ణు, వినోద్, రాజేందర్, దయ్య ప్రశాంత్, సత్యం, సురేష్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

భీమారం, ప్రభాతవార్త



ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు దమ్మన్నపేట, మోత్కరావుపేట, గోవిందారం, వెంకట్రావుపేట, ఒడ్యాడ్ కావారం గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని ఈ కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపెల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ఏఈఓ మంజుల, సీసీ రాజేశ్వరి, ఎపిఓ రత్నాకర్, అశోక్, మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి గణేష్, సురకంటి రాజిరెడ్డి, అయిత మోహన్, మొబిన్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, సాయిని గంగారెడ్డి, రాఘవ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, రాజేష్, గంగాధర్, ఆనంద్, అజేయ్, సాగర్, లజర్, రాజన్న, జలందర్ రెడ్డి, లింగారెడ్డి, రైతులు, మహిళలు, ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదిత రులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి .

ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక

బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రం సి. ప్రభాకర్ స్మారక భవన్ వద్ద ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 20న బద్దం ఎల్లారెడ్డి భవన్, గణేష్ నగర్, కరీంనగర్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూఆడవులలోని కొల్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణు!!క మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యాకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,



సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యంఎల్పి కూనంనేని సాంబశివరావు, సి ఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యంఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ల విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటున్నారని, ఈ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య, రామిళ్ల బాపు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, టీజాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజమల్లయ్య, సిపిఐఎంల్ న్యూ డెమొక్రసీ, ఐ ఎఫ్ టి యు జగిత్యాల జిల్లా నాయకులు భూమేశ్వర్, సిపిఐ జిల్లా నాయకులు,కార్యాలయ బాధ్యులు చెన్న విశ్వనాథం, అంబేద్కర్ ప్రజా సంఘాల నాయకులు రాస భూమయ్య, సిపిఎం జగిత్యాల జిల్లా నాయకులు కుంచం శంకర్, రాజాం, శ్రీలత, లక్ష్మి, రమేష్ భారత్ బచావో జగిత్యాల జిల్లా నాయకులు పిట్టల నారాయణ ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.

# పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** పట్టణంలోని కేరళ హై స్కూల్లో 2024 25 విద్యా సంవత్సరంలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఛాంపియన్షిప్ ఆఫ్ ద స్కూల్ ఇన్ గర్ల్స్ అల్లకొండ నందిని, ఛాంపియన్షిప్ ఆఫ్ ద స్కూల్ ఇన్ బాయ్స్ అల్లెపు కారుణ్యదీప్ లను పాఠశాల ప్రిన్సిపాల్ సెలీనా బారీ, పాఠశాల చైర్మన్ ఎంఏ. హాది ట్రోఫీ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. బారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## గుమ్లాపూర్ జై బాపు జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ ఆశయాలను ఆచరించాలని, అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమళ్ళ సత్యనారాయణ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్, ఉషకుల పరమేశ్వర్, సూరినేని అరుణ్రావు, కొత్తపల్లి శంకర్, మంద రంజిత్, తెడ్డు వెంకట్రాజం, మహాంకల్ రాజం, కొత్తపల్లి శంకర్, భైరం గంగామల్లయ్యా, మంద వెంకటేశం, మహాంకాళి రాజాం, తెడ్డు గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు అల్లమయ్య గుట్ట పిహెచ్సి సెంటర్ ఆధ్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. వాతావరణం లో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేట్ కావడం వల్ల జ్వరాలు వస్తున్నాయని తగు చర్యలు తీసుకోవా లన్నారు. వేసవికాలం దృష్ట్యా విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, వైద్యాధి కారులు డాక్టర్ శివాని, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి వెంకటరమణ, స్టాఫ్ నర్స్ విజయశ్రీ, విలయత్ బేగ్, అబ్దుల్ మజీద్, ఆశా వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

## ఆహార పద్ధతుల్లో మార్పు రావాలి

కథలాపూర్ ( ఏప్రిల్ ప్రభాతవార్త)



కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో పోషణ పక్షంలో భాగంగా బుధవారం పోషణ జాతర నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం లబ్దిదారులకు, పోషణ ట్రాకర్ మాడ్యూల్ ను పరిచయం చేస్తూ, పోషకాహార లోపం నివారించడం కొరకు మనం తీసుకున్న ఆహార పద్దతులలో మార్పు రావాలని అవగాహన కల్పించారు, ఆహారాల వంట ప్రదర్శనలు ప్రీస్కూల్ మోడల్, పెరుగుదల పర్యవేక్షణ, శీత్తి, లీతిలీ, పిల్లల నిర్వహణ ఆరోగ్య పరీక్షలు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తివిలీ మంజుల, లీలిబీశ మమత, ఆశ అన్నపూర్ణ,, అంగన్వాడీ టీచర్స్ ప్రతిభ, సునంద,సోమలత,సువర్ణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య విద్యార్థుల ఇంట్సోలో అద్భుత విజయాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల 202425 సంవత్సరానికి గాను తుది దశ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, జగిత్యాల1 బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 139 బహుమతులు గెలుచుకున్నారు.

**విజేతల వివరాలు ఇలా ఉన్నాయి:**

గ్రాండ్ ప్రైజ్ (ల్యాప్‌టాప్): 1వ బహుమతి (టాబ్): 1 2వ నుండి 5వ స్థాయిల వరకు స్పెషల్ ప్రైజులు: 9కన్సోలేషన్ బహుమతులు: 46గోల్డ్ మెడల్స్: 76 1వ మరి యు 2వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక బహుమతులు: 8 అందజేశారు. ఈ విజయాన్ని గౌరవిస్తూ డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్యా, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ఏజీఎం ఎమ్ రాజు, ప్రిన్సిపల్ సచిన్, కోఆర్డినేటర్ మమత, డీన్ శ్రీని వాస్, కిరణ్ , స్వాతి విద్యార్థులను అభినం దించారు. ఇది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే విజయం. ఈ ఘనత సాధనలో భాగస్వామ్యం అయిన టీచర్లు, తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.





## తోటి డ్రైవర్ కు ఆర్థిక సహాయం అందించిన డ్రైవర్స్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**



జగిత్యాల టౌన్ యూనియన్ వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి డ్రైవర్ అయిన చిరంజీవి ఇటీవల ప్రమాదవశాత్తు డ్యూటీ చేస్తుండగా గుండెపోటుతో మరణించాడు. చిరంజీవి దీనస్థితిని తెలుసుకున్న తనతో పని చేస్తున్న తోటి డ్రైవర్లు తన కూతురికి తమ వంతు సాయం 25000 రూపాయలు కూతురి పేరు మీద బుధవారం ఫిక్స్ డిపార్ట్ చేశారు. ఈ కార్యక్రమంలోజగిత్యాల జిల్లా డ్రైవర్ వ్యాన్ యూనియన్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రియాజ్, టౌన్ ప్రెసిడెంట్ గోవర్ధన్, శ్రీనివాస్ టౌన్ సెక్రెటరీ, పొలాస సుధాకర్ క్యాషియర్, వెంకటస్వామి, జగిత్యాల జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బిరుదుల శ్రీనివాస్, సభ్యులు కే బాబు, కే నవీన్ కుమార్, ఏం నాగార్జున, కే గంగారం, మియా ఖాన్, అంజన్న నర్సింగరావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సోను గ్రామాన్ని సందర్శించిన గల్ఫ్ సంక్షేమ సలహా మండలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సోన్ గ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర గల్ఫ్ కార్మికుల సంక్షేమా సలహా మండలి చైర్మన్ అంబాసిడర్ డాక్టర్.బి.ఎమ్. వినోద్ కుమార్ (ఐ.ఎఫ్.ఎస్.రిటైర్డ్) దుబాయ్ లోని అల్ క్యూజ్ ప్రాంతంలో అమానుష్యంగా పాకిస్తాన్ జాతీయుని చేతిలో హత్య గావించబడిన అష్టపు ప్రేమ్ సాగర్ కుటుంబాన్ని కలిసి మనోధైర్యం కల్పించి ప్రభుత్వం తరపున కుటుంబానికి





న్యాయం చేస్తామని అన్నారు. ఇప్పటికే దుబాయ్ రాయబార కార్యాలయానికి ఫోన్ ద్వారా మాట్లాడి మృత దేహాన్ని త్వరగా తెప్పించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస్ రావు, సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, వీరితో పాటు జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, సోన్ గ్రామ మాజీ సర్పంచ్ వినోద్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## తేజ హోమియో హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రాల్లో బుధవారం తేజ హోమియో హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. స్థానిక బైపాస్ రోడ్ లో తేజ హోమియో హాస్పిటల్ డాక్టర్ కృష్ణ తేజ నూతనంగా ఏర్పాటు చేసిన హాస్పిటల్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్ ,శ్రీనివాస్ రావు, హోమియోపతి డాక్టర్ తేజ శ్రీనివాస్ హరిచరణ్రావు, ఉన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల లో ప్రపంచ మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కోసం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోయెట్రీ పోటీలో ఫలక్ బి.ఏ. ఫైనల్ ఇయర్, డిబేట్ పోటీలో ఏ. జ్యోతిలక్ష్మి ఎం.పి.సీ ఫైనల్ ఇయర్, స్కిట్ లో శ్రియ గ్రూప్ విజేతలుగా నిలిచారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సుజాత, శ్రీలత . సంగీతారాణి, కళాశాల ప్రిన్సిపాల్ .ప్రమోద్ కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో సంకష్టహర చతుర్థి వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:** జిల్లా కేంద్రంలో కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో నిన్న సంకష్టహర చతుర్థి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, కలశ స్థాపన,గణపతి అథర్వ శీర్ష మోదక హవనం, బలిహరణం, పూర్ణాహుతి, సాయంత్రం ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం, ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తుల స్వహస్తములచే ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన చంద్రునికి మరియు గణపతికి క్షీ రతర్పణం, కలశ ఉద్వాసన, అవభృత స్నానం, తీర్థ ప్రసాద వితరణ మహా అన్నదానంతో సంకష్టహర చతుర్థి సందర్భంగా రాత్రి చంద్రోదయం కార్యక్రమం తర్వాత రాత్రి 10 గంటలకు భక్తులకు అందరికీ అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది. ఇట్టి ఈ కార్యక్రమంలో ప్రముఖ వేద పండితులు పురాణ బ్రహ్మ బిరు దాంకితులు సభాపతి బ్రహ్మశ్రీ గుళ్ళ విశు శర్మ, భరత్ శర్మ, కార్య క్రమ క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లా ప్రభాకర్ , యాదగిరి మారుతీరావు, ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఒలంపియాడ్ ఫలితాల్లో శ్రీ చైతన్య విజయకేతనం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



శ్రీ చైతన్య గ్రూప్ విద్యా సంస్థలవారు నిర్వహించిన జాతీయస్థాయి లో ఐ .ఎన్. టి. ఎస్. ఓ ఒలంపియాడ్ టెస్ట్ లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్ రిజల్ట్ ఫలితాలు ఈ ఒలంపియాడ్ టెస్టులో జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డులో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ ఒలంపియాడ్ టెస్ట్ విభాగాలలో ఎం. టి. ఎస్. ఓ లో ప్రథమ బహుమతి వాసం శ్రీవల్లి(8వ తరగతి),ఇ. టి. ఎస్. ఓ లో ద్వితీయ బహుమతి భంధ్ర తేజస్విని(7వ తరగతి) , ఎం. టి. ఎస్ .ఓ లో తృతీయ బహుమతులు జున్ను అనన్య (6వ తరగతి) , బెండల ద్రితి (6వ తరగతి ),ఎస్. టి. ఎస్. ఓ లో నాలుగో బహుమతి సాంతి నిత్య (8వ తరగతి),ఎం.టి.ఎస్.ఓలో ఐదవ బహుమతి వెగ్యారపు యశ్వంత్(7వ తరగతి) బహుమతులు సాధించారు. అలాగే కన్సోలేషన్ , గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు 37 . అలాగే ఇతర విభాగాల్లో గోల్డ్ మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు 64 మంది ఘన విజయం సాధించారని ప్రిన్సిపల్ మాధురి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాదిరి మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం పొందినటువంటి విద్యార్థులను అభినందించారు. అలాగే ఈ ఘన విజయానికి సహకరించిన ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఇక ముందు కూడా ఇలాంటి ఎన్నో ఘన విజయాలూ సాధించాలని, మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, ఏజీఎం. రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపాల్ మాధురి, పాఠశాల అకాడమిక్ డీన్ నరేష్, ఐ .ఎస్. టి .ఎస్ ఓ ఇంచార్జి అంజలి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చెల్గల్ అంగన్వాడి కేంద్రంలో పోషణ జాతర

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ తాటిపెల్లి సెక్టార్ చల్గల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున గ్రామస్థాయి పోషణ పక్వాడ కార్యక్రమం సిడిపిఒ మమత ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి అని నిర్ధారణ అయినప్పటి డెలివరీ అయ్యి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల కాల వ్యవధి 1000 రోజులు బిడ్డ జీవితానికి చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నదన్నారు గర్భిణీలు డెలివరీ అయిన తర్వాత గంటలోపు ముర్రుపాలు ఇవ్వాలని ఈ పాలలో రోగనిరోధక శక్తి ఉంటుంది కాబట్టి కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:** జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామ సీనియర్ నాయకులు నీరటి గంగారెడ్డి తండ్రి బుచ్చి రాజం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావు, గ్రామ నాయకులు నాడెం శంకర్, బక్కశెట్టి ఆంజనేయులు బొలిశెట్టి గంగారెడ్డి ఎంబారి మారుతి అభి నాయకులు తదితరులు ఉన్నారు

# అంబేద్కర్ ఆలోచన విధానాలతోనే అభివృద్ధి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో దేశంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఏఐసీసీ ఆదేశాలమేరకు నాయకులు జువ్వాడి నర్సింగ రావు, జువ్వాడి కృష్ణా రావు, కొమిరెడ్డీ కరం ఆదేశాల మేరకు జై బాపు ,జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమం బుధవారం పట్టణంలోని లోని 8, 9, 10, 20 వార్డులలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సూచనలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించి అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పెంట ప్రణయ్ ,ఎర్రోళ్ల హన్మాండ్లు యాదవ్, యామ రాజయ్య ,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, నునిగొండ లత, సలీం, రజాక్, బెజ్జరపు శ్రీనివాస్, బుర్ర మహేందర్, సుంకే ప్రసాద్, గజ రాజారెడ్డి, షేక్ మొహమ్మద్, కాజా అజీమ్, ముగ్బల్, షకీల్, చరణ్ సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహితుని జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన బర్మ నాగేష్ అనే యువకుడు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని స్నేహితులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు హెల్మెట్ ధరించి ఉంటే తమ స్నేహితుడు మరణించే వాడు కాదు అని ఈ పరిస్థితి ఇంకా ఎవరికి రాకూడదు అని యువకులలో చైతన్యం తీసుకురావడనికి బర్మ నాగేష్ స్మారక మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మండలానికి చెందిన 18 గ్రామాల జట్లు పాల్గొన్నాయి. ప్రతీ మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా హెల్మెట్ ని బహుకరించారు. ఫైనల్ మ్యాచ్ లో గోధుర్, వేములకుర్తి గ్రామాలు తలపడగా చివరకు గోధుర్ గ్రామం విజేత గా నిలిచింది. టోర్నమెంట్ విజేత గోధుర్ జట్టుకు నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడ్ల రామకృష్ణ ట్రోఫీని, నగదు బహుమతిని అందించారు. టోర్నమెంట్ లో గెలిచిన నగదు బహుమతిని గోధుర్ గ్రామ కెప్టెన్ గూరుడు శ్రీకాంత్ జట్టు సభ్యులు అందరూ కలిసి వేములకుర్తి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో(లీది కాలని) పిల్లల తాగునీటి అవసరాలకు వాటర్ ప్యూరిఫైర్ ని బర్మ నాగేష్ స్మారకర్తం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో గ్రామ నాయకులు అంకతి రాజన్న, పెంట లింబాద్రి, సుదర్శన్, వెంకటాద్రి, రామానుజం, ఇంద్రయ్య, ముత్యం, గ్రామ యువకులు, వివిధ గ్రామాల జట్ల సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ కులాల ఐక్యత చారిత్రక అవసరం

**తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బీసీలకు మంచి రోజులు వస్తాయని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తూ ఉన్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో బిసి రాజ్యధికార సమితి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు భారీగా రిజర్వేషన్ల సౌకర్యం కల్పించాలని అన్నారు. ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వెంటనే జీవోలు జారీ చేయాలని 26 బీసీ కుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్ల బిల్లులను కేంద్రానికి పంపి చేతులు కట్టుకుని కూర్చోకుండా పార్లమెంట్‌లో దానిని ఆమోదించే వరకు పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, రాష్ట్ర నాయకులు పరికి పండ్ల అశోక్, ఆర్గనైజర్ సెక్రెటరీ గండి వీరేందర్ గౌడ్, వైద్య రాజగోపాల్, బుర్ర కుమార్ గౌడ్, ఐల ప్రసన్న, కొడుకు గంటి శ్రీధర్, గోవిందుల జనార్ధన్, జ్ఞాన మహేష్, భోగ గంగాధర్, అనుపురం లింబద్రి గౌడ్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం గౌరాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాలు బుధవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భస్థ శిశువు నుండి పిల్లలు పుట్టిన రెండు సంవత్సరాల వరకు సుమారు 1000 రోజులలో పిల్లల అభివృద్ధి పెరుగుదల గూర్చి గర్భిణీలకు వివరించారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యత గర్భిణీ స్త్రీల బరువులు, పెరుగుదల అనేది పిల్లల్లో ఏ విధంగా జరుగుతుంది పిల్లలలో పోషణస్థితి ఏ విధంగా ఉంటుందో తెలియజేశారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన చేసి గర్భిణీ స్త్రీలకు తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుధారాణి, టీచర్లు మంజుల, తల్లిదండ్రులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయంలో స్వశక్తి సంఘాల అడిట్ సి.ఆర్.పి ల శిక్షణ తరగతులు బుధవారం రోజున నిర్వహించారు జిల్లా ఐకేపీ ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతూ స్వశక్తి సంఘాల పుస్తకాలు సక్రమంగా నిర్వహించినప్పుడే సంఘాల ఆర్థిక లావాదేవీల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ఉంటుందని అన్నారు రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు జిల్లాడి.ఆర్.డి.ఓ ఆదేశాలతో జిల్లా లోని అన్ని మండలాల నుండి సంఘాల సంఖ్యను బట్టి సంఘాల్లోని మహిళాసభ్యుల నుండి నలుగురు నుండి ఐదుగురు సి. ఆర్. పి లను ఎంపిక చేసి వారికి ఐదు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందులో రెండు రోజులు ఏదేని గ్రామంలో స్వశక్తి సంఘాల పుస్తకాల పరిశీలన ఆర్థిక లావాదేవీల పై అడిట్ చేసి నివేదికలు తయారు చెయడం జరుగుతుందని అన్నారుజిల్లా ఫైనాన్స్ డి. పి. యం. విజయభారతి ఐ. బి. డిపియం మాణిక్ రెడ్డి మార్కెటింగ్ డి. పి. యం. మల్లేశం ఎపియం వి. గంగాధర్ జిల్లా డి. యం. జి. లు శిక్షకులు దేవయ్య దాస్ సంతోష్ ఏకౌంటెంట్ పద్మ తొమ్మిది మండలాల అడిట్ సి. ఆర్. పి. లు తదితరులు హాజరయ్యారు

# మెట్‌పల్లి వార్త



# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**చెక్కులు అందజేసిన సుజిత్ రావు**

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణం లో కల్వకుంట్ల సుజిత్ రావు నివాసం లో 4,60,000 రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఉన్న సీఎం సహాయ నిధి నుండి చెక్కులు అందివ్వడం జరుగుతుందని ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని సుజిత్ రావు కోరారు వారితో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, రాష్ట కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, కల్లెడ గంగాధర్, మొగిలి రాజేందర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మండల పశువైద్యాధికారి మనీషా**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పశువులకు సోకె గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉంటూ, వ్యాక్సిన్ వేయించాలని మండల పశువైద్యాధికారి మనీషా పటేల్ అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మెటుపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి కొమ్మెర మనీషా పటేల్, ఆత్మకూర్ పశువైద్యాధికారి అశోక్ లు మాట్లాడుతూ.. ఆవులు, గేదెలు, 3నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని, ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి అని, ఈవ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని, టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భ స్రావం వంటివి జరగవని తెలిపారు. రైతులు అపోహలు మాని, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, పశువులకు వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని మనీషా పటేల్ కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రమాదేవి, చిరంజన్, మోహన్, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఇస్రో కి ఎంపికైన విద్యార్థినికి సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

భారత జాతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యువిక 2025 యంగ్ సైంటిస్ట్ శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కోలకాని అశ్విని నీ కొడిమ్యాల మండలం వివేకానంద సేవా సమితి అధ్యక్షులు కంచర్ల గంగా చారి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. 2019 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలనే ఉద్దేశంతో ఇస్రో యువిక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల జిల్లా నుండి ఇప్పటివరకు ఎవరు ఎంపిక కాలేదని ఈ సంవత్సరం జిల్లాలోని కొడిమ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థిని అశ్విని ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు నాంపల్లి రామచంద్రం, చెన్న దేవేందర్, రాజ మోళి, చుక్క శ్రీనివాస్, రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

*ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 16,ప్రభాతవార్త*

రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పపూర్ లోని ఏఎంసీలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు బుధవారం ఏర్పాటు చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో మొత్తం 191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రైతులకు ఐకెపి వారు



ఉత్తమ సేవలు అందిస్తున్నారని వివరించారు. మిల్లర్లు ధాన్యం సేకరించకపోతే సమీపంలోని ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి అఫ్జలి బేగం, డీఆర్డీఓ శేషాద్రి, తహసిల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పోలీసులను ఆదేశించారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, సంబంధించిన రికార్డులను పరిశీలించారు.రికార్డు, రైటర్ గదులని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలతో పాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లో నమోదు అవుతున్న కేసులు ,పెండింగ్ కేసుల వివరాలతో పాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలో ఎంత మంది రౌడి షీటర్లు ఉన్నారు, ఎలా తనిఖీ చేస్తారని అడిగారు. వారిపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై స్పందించి సమస్యను తెలుసుకొని భరోసా కల్పించాలని సూచించారు. చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు.పెట్రోలింగ్ సమయంలో తప్పని సరిగా రౌడీ,హిస్టరీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై అరా తీయాలని తెలిపారు. యువత సన్మార్గం వైపు నడిచేలా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి సమాజం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా పెడుతూ కట్టడి చేయాలన్నారు.అధికారులకు,సిబ్బందికి ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 కాల్ కు వెంటనే సిబ్బంది స్పందించాలని సూచించారు. గ్రామాల్లో సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ చేపట్టాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కల సంరక్షణకు ఏర్పాటు చేసిన బిందు సేద్యాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షి ంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఫీల్డ్ అస్టెంట్ల వేతనాలు చెల్లించాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త /*



/మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అస్టెంట్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రోజు వీర్నపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 03 నెలల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అదేవిదంగా ప్రభుత్వం మేని పేస్టో లో పెట్టిన ప్రకారంగా నీగిని పే స్కేల్, ఉద్యోగ భద్రత,, హెల్త్ కార్డులు,ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు అజ్మీర రాజు నాయక్, వీర్నపల్లి మండల అధ్యక్షులు నగరపు దేవేందర్, ఉపాధ్యక్షులు రాజు ఎల్లయ్య, సభ్యులు లోక్ నాయక్,మనోజ్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నమూనా ఇంటి పరిశీలన

*వీర్నపల్లి ప్రభాత వార్త//*

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా రాష్టంలో పేదల సొంతింటి కల నెరవేర్చుడానికి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నమూనా గృహాన్ని కమిటీ మెంబర్ల అవగాహనా సదస్సు తర్వాత మండల ప్రత్యేక అధికారి అజ్మీరా రాందాస్, మండల ఇంచార్జి ఎమ్మార్వో ముక్తర్ పాషా, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్ కంట్రాక్టర్ తో కలసి పరిశీలించారు లెంకల రాజు,దేశారాజు కుమార్, లింగమూర్తి ఉన్నారు



## కార్మిక చట్టాలు , హక్కులను కేంద్ర ప్రభుత్వం బిజెపి కాలరాస్తుంది

*సిరిసిల్ల టౌన్ప్రభాత వార్త /*



ాకార్మిక చట్టాలు హక్కులను కేంద్ర ప్రభుత్వం బిజెపి కాలరాస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు.బుధవారం సిరిసిల్ల పట్టణంలోని శివ నగర్ శివాలయం టెంపుల్ హాల్ లో జిల్లాలోని సి ఐ టి యు అనుబంధ రంగాలు , యూనియన్ల ముఖ్య నాయకులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను దూకుడుగా అవలంబిస్తుందన్నారు.బడా పెట్టుబడిదారులకు , కార్పొరేట్లకు కొమ్ముకాసే విధంగా కార్మికులను కట్టు బానిసలు చేసే విధంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలు , హక్కులను కాలరాస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల రద్దుకై దేశంలోని అన్ని జాతీయ , ప్రాంతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టడం జరుగుతుందని కార్మిక చట్టాలు , హక్కులను రక్షి ంచుకోవడం కోసం జరుగుతున్న సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాల , యూనియన్ల కార్మికులందరూ తప్పకుండా పాల్గొని పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కోటంరాజు గారు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి , కార్యదర్శి కోడం రమణ , ఉపాధ్యక్షులు మూషం రమేష్ , గుర్రం అశోక్ , అన్నల్దాస్ గణేష్ , గురజాల శ్రీధర్ , సూరం పద్మ , మిట్టపల్లి రాజమల్లు , గీస బిక్షపతి , మల్యాల నర్సయ్య , సిరిమల్ల సత్యం , జిందం కమలాకర్ , రమేష్ చంద్ర , భారతి , లక్ష్మి ్ర , శ్రీనివాస్ , రవి , సురేష్ , శేఖర్ , రాజు , రమేష్ , శ్రీధర్ , నర్సయ్య , రాజెలయ్య , కుమార్ , దేవరాజు , బాబా కిషన్ , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని కాంగ్రెస్ మండల ఇంచార్జ్ సూర దేవరాజు అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో బాగంగా దాచారం, అనంతగిరి, సిరికొండ, తెనుగువాని పల్లె గ్రామాలలో బుధవారం చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో అయన తో పాటు అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు.పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు.రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీలు ఊట్కూరు వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి పసుల వెంకటి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేశం, సురేందర్ రెడ్డి,వీరేశం,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నడపాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండలములో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నడపాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ సూచించారు. తిప్పాపూర్ లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఈ సారి మొత్తం కేంద్రాలు ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించడం శుభసూచకం అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గించరాదని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,వీరేశం, సురేందర్ రెడ్డి,ఏపీఎం వాణిశ్రీ,మహిళా సభ్యులు కాదాసు అన్నపూర్ణ, సాంబ మంజుల, రమ్య, మాజీ సర్పంచ్ దమ్మని లక్ష్మి, సుధగోని రవి, మేసినేని భాస్కరరావు, మామిండ్ల రమేష్, జేరిపోతుల పోలు, పరశురాములు, బండారి నిర్మల,బడుగు రజిత, బెజ్జంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా అందజేత

*ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 16,ప్రభాతవార్త*

..రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం బెస్త నీలవ్వ విద్యుత్ షాక్ తో మరణించడంతో బాధిత కుటుంబానికి సెస్ డిపార్ట్మెంట్ నుంచి రావలసిన ఐదు లక్షల ఎక్స్గ్రేషియా బుధవారం రోజున సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహారి చేతుల మీదుగా బాధిత కుటుంబం యొక్క స్వగృహానికి వెళ్లి అందజేశారు. సెస్ డైరెక్టర్ వర్స కృష్ణారి మాట్లాడుతూ... బెస్త నీలవ్వ విద్యుత్ షాక్ తో ఆకాల మరణం చెందడం బాధాకరమని, కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించి, కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలియజేశారు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వ్యవసాయ పొలాల వద్ద, మరియు వారి ఇంటి లోపల ఉండే విద్యుత్ వైర్లు ఎప్పటికప్పుడు సరిగ్గా ఉన్నాయో లేవో చూసుకుని సరిగ్గా లేనియెడల ముందుగా హెల్పర్లకు తర్వాత డైరెక్టర్లకు తెలియజేయాలని వారి యొక్క సమస్యలు 24 గంటల్లో పరిష్కరిస్తామని తెలియజేస్తూ విద్యుత్ షాకుతో కుటుంబ సభ్యులను కోల్పోవడం వల్ల వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటని జాగ్రత్తగా ఉండాలని సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, ప్యాక్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రామ భీమేశ్వర్, మాజీ ఎంపిటిసి మంగాల వసంత్ కుమార్, మాజీ ఏఎంసి చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి, ల్యాగల సతీష్ రెడ్డి, బొమ్మనవేణి సత్యం,మొడుసు దేవరెడ్డి,వంగ శివరాములు, ముత్యాల చంద్రం, అసిస్టెంట్ హెల్పర్ గుగులోతు రాజు నాయక్ మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## భగవతి,ఆర్విన్ ట్రీలో అబాకస్ ప్రతిభా పరీక్ష

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

భగవతి,ఆర్విన్ ట్రీ పాఠశాలలలో ప్రైమరీ స్థాయిలోని విద్యార్థులకు




నిర్వహించబడిన అబాకస్ ప్రతిభా పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులందరికీ పాఠశాల చైర్మన్ రమణరావు బంగారు పతకాలను బహూకరించి వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రాథమిక స్థాయిలోనే గణిత నైపుణ్యాలను పెంపొందించే ప్రయత్నంలో భాగమే అబాకస్ శిక్షణ అని,వారిలో పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా తోడ్పడుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా విద్యార్థులు ఎంతో కృషి చేయాలని తెలియజేస్తూ అబాకస్ ప్రతిభ పరీక్షలు పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందించారు.

## సిపిని కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**



కరీంనగర్ లో శాంతిభద్రతల విషయంలో అహర్నిశలు కృషి చేస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను,బుధవారం కరీంనగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వి.ఎన్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు..

## అంగన్వాడి కేంద్రాలకు ఫ్యాన్లు వితరణ...

**మానకొండూర్,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలకు రెండు ఫ్యాన్లను గ్రామానికి చెందిన ముద్దసాని శ్రీరామ్ రెడ్డి



బుధవారం అందజేశారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఫ్యాన్లు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, మానవత్వంతో ముందుకు వచ్చి రెండు ఫ్యాన్లు అందజేసిన శ్రీరామ్ రెడ్డి ని గ్రామస్తులు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, కరోబార్ ముద్దసాని రంగారెడ్డి, గోపు తిరుపతి రెడ్డి, పబ్బతి రమణారెడ్డి, సత్యం సాయి, కిరణ్, అంగన్వాడి టీచర్లు మంజుల, మమత, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన దేవస్థాన కమిటీ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామం లోని లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు బుధవారం రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామం లో గల ఊర గుట్టకు అతి పురాతనమైనా స్వయంభూగా వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కొరకు మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ చట్టం ప్రకారం కాంట్రిబ్యూషన్ పద్ధతిలో నిధులు మంజూరు చేయించి ఆలయ అభివృద్ధి కొరకు సహకరించగలరని మంత్రికి మనవి చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు దుద్దేల లక్ష్మీ నారాయణ, కోశాధికారి అరిగెల రమేష్, ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి మండలంలో గాలికుంటు నివారణకు టీకాలు..

**మానకొండూర్,ప్రభాతవార్త :**

మానకొండూర్ మండలంలో ఈనెల 17 నుండి మే 11 వరకు పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారులు డాక్టర్. అరవింద రెడ్డి, డాక్టర్. సుస్మిత బుధవారం తెలిపారు.17 న, (గురువారం) పోచంపల్లి, 18న,పచ్చునూర్, 19న, గంగిపల్లి, 21న,లక్ష్మీపూర్, 22న,శంషాబాద్, 23న,గట్టు దుద్దెనపల్లి, 24న అన్నారం, 25న చెంజర్ల, 26న ఊటూర్, 28న కొండపలకల, 29న దేవంపల్లి, 30న లింగాపూర్, మే,1న జగ్గయ్యపల్లి, ముంజంపల్లి, 2న వన్నారం, వేగురుపల్లి, 3న వెల్ది, 5న శ్రీనివాస్ నగర్, 6న ఖాదర్ గూడెం, ఈదుల గట్టుపెల్లి, 7న, నిజాయితీ గూడెం, లలితాపూర్,8న పెద్దూరుపల్లి, మద్దికుంట, 9న, మానకొండూర్, 10న రంగపేట, కెల్లెడు, 11న సదాశివ పల్లి గ్రామాలలో తేదీల వారిగా పశువులకు గాలికుంటు నివారణ కు ఉచితంగా టీకాలను ప్రభుత్వం వేయనున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారులు డాక్టర్. సుస్మిత అరవింద రెడ్డి కోరారు.

## మెట్టుపల్లి గ్రామంలో పోషన్ పక్వాడ్

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ చిన్నారులు గర్భిణీ స్త్రీలు బాలింతల తో పోషకాహార లోపల అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంగా తీర్చిదిద్దేందుకు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రల ద్వారా పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యాధికారి గొట్టె శ్రవణ్ కుమార్ హాజరై మాట్లాడారు గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పల్లె దవాఖాన డాక్టర్ మనోచిత్ర కార్యదర్శి సరిత అంగన్వాడి టీచర్ సునీత సులోచన గర్భిణీ స్త్రీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## గంగపుత్ర భీష్మ క్రికెట్ టోపీ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర భీష్మ క్రికెట్ టోపీ కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిసి చైర్మెన్ దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డిమాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ బోనగిరి నారాయణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరు ముళ్ళ పవన్ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్షుడు సముద్రాల తిరుపతి యువజన జిల్లా అధ్యక్షులు బట్టు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చందుర్తి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



చందుర్తి మండలంలో మర్రిగడ్డ, మూడపల్లి తదితర గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు, సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, ఐకెపి ఏపీఎం రజిత లు బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, పుల్కం లచ్చయ్య, నేతి కుంట జలపతి, ధర్మపురి శ్రీనివాస్, దూది శ్రీనివాసరెడ్డి, సంతపురి బాలు, దారం బాల్ రెడ్డి వట్టి మల్ల రవి, సంటి దాసు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉండేడలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎండపల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని ఉండేడ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మనోహర్ రెడ్డి బుధవారం ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని, సన్న ధాన్యానికి 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని,వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆవుల తిరుపతి,ఆవుల లచ్చయ్య,గంధం రమేష్, పోతు రవి,చింత శీను,చింత బాలయ్య, ఆడేపు మధునయ్య,మంతెన నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి ప్రభాతవార్త:**



రైతులకు లబ్ధి జరిగేలా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని రైతులకు వరి ధాన్యాన్ని విక్రయించే విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఏఎంసి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్ ,చిలుముల లక్ష్మణ్ , సహకార సంఘం సీఈఓ అయ్యోరి రాజేష్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గేదెలు, ఆవులు, లేగ దూడలు, ఎద్దులకు బుధవారం రోజున గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం పాడి రైతుల సౌకర్యార్థం గాలికుంటు వ్యాధి నివారణకై ఉచితంగా టీకాలు అందజేస్తుందని అన్నారు. ఈ వ్యాధి నివారణ టీకాలను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువుల రక్షణ కోసం వేసవికాలంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్, సహాయక సిబ్బంది జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మహమ్మద్ ఇషాక్, స్వామి, రాజు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేసిందనీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపెల్లి మండలంలోని మల్కాపూర్, బద్దిపల్లి గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను బుధవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు స్థానిక రైతులు, బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు మూడు రోజులలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు.నాణ్యమైన వడ్లను తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. మల్కాపూర్ గ్రామాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కరువైందని ఎమ్మెల్యేతో స్థానికులు మొరపెట్టుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుబంధు రాలేదని, సబ్సిడీ గ్యాస్ అందడం లేదని, తులం బంగారం ఇవ్వడం లేదని, కౌలురైతులకు రైతు భరోసా ఇవ్వటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారన్నారు.కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వరి కోతలు మొదలు పెట్టారని, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరి కోతలు మొదలు కాలేదన్నారు. కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా నాట్లు వేస్తారని, తద్వారా కోతకు రావడానికి ఇంకా కొంత సమయం పడుతుందని, అయితే ఏప్రిల్ మొదటి రెండు వారాల్లో వరిపైరుకు చివరి తడి నీరు అందించాల్సిన అవసరం ఉండేదని కానీ.. ప్రభుత్వం నీరందించక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని గంగుల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిరక్ష ్యంతో ఈ సీజన్లో ఎండిన వరి పంటకు 500 రూపాయల బోనస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరి తడి వరకు నీరిచ్చామన్నారు. సమృద్ధిగా నీళ్లు ఉన్నందున వరి కోతలకు కూడా ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉండేదని తద్వారా ఆ రైతులు నీరు బంద్ చేయండి అని ఎన్నోసార్లు మాతో చెప్పుకునే పరిస్థితి గతంలో నెలకొందని గుర్తు చేశారు. ఈ సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులనే నిండుకుండలా ఉండేవని, ప్రభుత్వం నిరక్ష ్యం కారణంగా నేడు వెలవెలబోతున్నాయన్నారు. రాను రాను పంట దిగుబడి తగ్గిపోతుందని, ఈప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేస్తుందన్నారు. అదేవిధంగా తగినన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ఆయా రైతుల ఖాతాల్లో రెండు మూడు రోజుల్లోనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటికి ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, లేనిచో ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్,మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యులు సాబీర్ పాషా, మాజీ ఎంపీటీసిలు పండుగ గంగమ్మ నర్సన్న, లసుమయ్య, ఉప్పు శ్రీనివాస్,మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సూడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు ఉప్పు తిరుపతి, మనోజ్, రవి,తదితరులు పాల్గొన్నారు..



# కరీంనగర్ వార్త

# లక్కీడ్రా పద్ధతిలో షాపుల కేటాయింపు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ కళాభారతిలో బుధవారం నగరపాలక సంస్థ కు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలో గల షటర్లకు లక్కీ డ్రా జరిగింది. మొత్తం 26 షటర్లకు 261 మంది వ్యాపారులు దరఖాస్తులు చేస్కోగా, నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆద్వర్యంలో రిజర్వేషన్ వారిగా లక్కీ డ్రా తీసి షాపులను కేటాయించారు. ఎస్సీ కెటగిరి కి 4,ఎస్టీ కెటగిరి కి 2, వికలాంగుల కెటగిరి 1, నాయిబ్రాహ్మన కేటగిరి 1 కేటాయించగా మిగిలిన వాటిని జనరల్ కెటగిరీలో డ్రా పద్ధతి లో కేటాయించారు. వారం రోజుల్లో షాపులు దక్కించుకున్న వారు...నగరపాలక సంస్థతో అగ్రిమెంట్ చేస్కోవాలని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని 26 షాపులకు లక్కీ డ్రా నిర్వహించామన్నారు.రిజర్వేషన్ ప్రకారం మున్సిపల్ నిబంధన మేరకు మొత్తం షాపులను లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిని కొనసాగించి, షాపులను కేటాయించామన్నారు. గతంలో ఎక్కడైన నగరపాలక సంస్థకు చెందిన షాపులను పొందిన వారికి అవకాశం ఇవ్వకుండా కొత్త వ్యాపారులకు కేటాయించామని తెలిపారు. ఒక్క కుటుంబంలొ ఒక్కరికి మాత్రమే అవకాశం కల్పించామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ షాపులు పొందినవారు నడపించకుండ వేరే ఇతరులకు అద్దెకు కేటాయిస్తే అలాంటిది మా దృష్టికి వస్తే సంబంధించిన షాపు యజమాని అగ్రిమెంట్ రద్దు చేసి వేరే ఇతరులకు కేటాయిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం షాపులను ఇతరులకు అద్దేకు ఇవ్వరాదని తెలిపారు. ఈ లక్కీ డ్రాలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో భూమానందం, రెవెన్యూ సిబ్బంది భూమయ్య, తదతరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ పోటీ పరీక్షలలో ముఖ్యంగా ఒలంపియాడ్లలో పాల్గొనే విధంగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారికి వివిధ అంశాలలో పట్టు వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి వివిధ రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పోటీలలో ప్రథమ ర్యాంకులు సాధించడంపట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్నట్టువంటి ప్రతిభా పాటవ పోటీలలో పాల్గొనే విధంగా వనరులను అందించాలని చెప్పారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థుల పోటీ తత్వాన్ని అలవర్చడంలో కృషి చేయాలని,ఉపాధ్యాయులకు తోడ్పాటునందించి వారి పిల్లల సర్వతోముఖాభివృద్ధియే ప్రధాన ధ్యేయంగా ఉండాలని కోరారు.ఈ క్రమంలో పాఠశాల స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ఇటీవలకాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మ్యాథ్స్, సైన్స్, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్, రీజనింగ్ ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని హర్షం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్ఛాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.పాఠశాలకు చెందినటువంటి పి. శ్లోక, 9వ తరగతి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో స్టేట్ 1వ ర్యాంక్, యం.డి అబ్దుల్ అర్హాన్ 7వ తరగతి జనరల్ నాలెడ్జ ఒలంపియాడ్లో స్టేట్ 4వ ర్యాంక్, జి. సాయి సంహిత్ 9వ తరగతి మ్యాథ్స్ ఒలంపియాడ్లో స్టేట్ 4వ ర్యాంకు, యం. శివేన్ రెడ్డి 8వ తరగతి మ్యాథ్స్ ఒలంపియాడ్ లో స్టేట్ 4వ ర్యాంకు, డి. స్నిగ్ధశ్రీ 5వ తరగతి మ్యాథ్స్ ఒలంపియాడ్ స్టేట్ 1వ ర్యాంకు,ఇతర విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**సింగిల్ విండో ఆధ్వర్యంలో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.**

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరఫున గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సుందరగిరి,రేకొండ, బొమ్మనపల్లి, నవాబుపేట,గునుకులపల్లి,రామంచ,చిన్నముల్కనూర్,సీతారాంపూర్ గ్రామాల్లో బుధవారం రోజున ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, చిగురుమామిడి తహసీల్దార్ ముద్దసాని రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం విక్రయించి మోసపోవద్దని,ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు అందరు ఆయా కేంద్రాల్లో మాత్రమే ధాన్యం విక్రయించాలన్నారు.సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. కొనుగోలు సెంటర్ల వద్ద ధాన్యం తూకం వేయడంలో,ధాన్యం తరలించడంలో, గోనెసంచుల ఏర్పాట్లు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలకు 2320రూపాయలుగా,బి గ్రేడ్ కు 2300లుగా నిర్ణయించిందని తెలిపారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎవరు అధైర్యపడద్దని చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు,వ్యవసాయ విస్తరణ అధికారి అంజలి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్,సింగిల్ విండో డైరెక్టర్లు తాళ్లపల్లి తిరుపతి,పోతరవేణి శ్రీనివాస్,కూతురు రవీందర్ రెడ్డి,చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,పేరాల లక్ష్మి ్మ,అందె స్వామి, మాచమల్ల లక్ష్మి ్మ,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఓరుగంటి భారతీదేవి,మహమ్మద్ కుతు బుద్దిన్,బొడిగే పరశురాములు,సంఘ సీఈఓ కాటం నర్సయ్య,ఆయా కస్టర్ల ఏఈఓ లు,రైతులు, నాయకులు,సంఘము సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ ప్రాథమిక పాఠశాలకు విరాళాలు అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు మేకిన్ కంపెనీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు విరాళాలు




అందించారు. వారు పాఠశాలకు ఆర్వో ప్లాంట్, నీటి శీతలీకరణి, కంప్యూటర్, పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరీ, స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నమ్మ అధ్యక్షత వహించగా డీజీఎం మేదూరి శ్రీనివాస్, ప్లాంట్ మేనేజర్ సురేష్ చంద్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పవన్, ఆపరేషన్ ఆఫీసర్ వంశీ, సేఫ్టీ ఆఫీసర్ మోహన్, ఉపాధ్యాయులు వీరబ్రహ్మేంద్ర చారి, లక్ష్మారెడ్డి, అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కానిపర్తి వాసికి డాక్టరేట్ అవార్డు ప్రకటించిన కాకతీయ యూనివర్సిటీ

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన పర్లపల్లి శ్రీశైలం కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం లో నామని సుజనా దేవి రచనలు – అధ్యయనం అనే పరిశోధన అంశం మీద ఆచార్య వంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సుదీర్ఘ పరిశోధన చేసి బుధవారం ఫైనల్ వైవా తెలుగు విభాగం అధ్యక్షులు, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ఆధ్వర్యంలో అలాగే ఎగ్జామినర్ గా వ్యవహరించిన తెలంగాణ యూనివర్సిటీ తెలుగు విభాగం ఆచార్యులు లావణ్య సమక్షంలో పర్లపల్లి శ్రీశైలం తన పరిశోధన అంశం వైవాను ప్రదర్శించి డాక్టర్ పట్టా పొందినట్లు కాకతీయ యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల అధికారికంగా ప్రకటించారు. పర్లపెల్లి శ్రీశైలంకు డాక్టరేట్ అవార్డు పొందడంతో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రులు అభినందించారు. అలాగే యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ నాయకులు, కానిపర్తి గ్రామస్తులు, బంధువులు, హర్షం వ్యక్తం చేశారు.



## ఈదురు గాలులతో మామిడి, సపోటా తోటలకు తీవ్రమైన నష్టం

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. వంగపల్లి, లక్ష్మీపురం గ్రామాల శివారు ప్రాంతాల్లో అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల బీభత్సం వలన మామిడి, సపోటా తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులకు గణనీయమైన నష్టం జరిగింది. ఇట్టి నష్టం విస్తృతంగా 50 ఎకరాల తోటలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వీటిలో 45 ఎకరాల మామిడి తోటలు పూర్తిగా నాశనం అవడంతో 5 ఎకరాల సపోటా తోటలు గణనీయమైన నష్టాలను చవిచూశాయి. వీటితో పాటు కాయ దశలో ఉన్న పంటలు అన్ని నేలకొరిగాయి. అప్పులు తెచ్చి తోటలు కౌలు పట్టిన రైతులు బండి కుమార్, బండి సాంబయ్య, సారయ్య, కొమురయ్య, కుమారస్వామి, బాబురావు, నర్సయ్య, రాజయ్య, కటయ్య అనే కౌలు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. బాధిత రైతులు ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించాలని, వాటిల్లిన నష్టాలకు పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





## హై లెవల్ వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని పాదయాత్ర

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో గంజి వాగు వద్ద నిర్మిస్తున్న హై లెవల్ వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్తంభంపల్లి గ్రామ ప్రజలు పాదయాత్ర నిర్వహించారు. బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో సుగ్రీవ టెంపుల్ నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వరకు వేములవాడలో రాజన్న ఆలయంలో దర్శనం చేసుకొని, అగ్రహారం ఆంజనేయస్వామి




దేవాలయంలో దర్శనం చేసుకుని పాదయాత్రగా వచ్చి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వాలని పాదయాత్ర నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయం ఏవో రామ్ రెడ్డి వచ్చి గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రము తీసుకొని కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్తంభంపెల్లి మాజీ సర్పంచ్ అక్కెనపల్లి జ్యోతి కరుణాకర్, మాజీ ఉప సర్పంచ్ బొంగాని అశోక్, మాజీ ఉప సర్పంచ్ బీరవెల్లి వెంకటేశ్వర రావు, రెడ్డి సంఘం అధ్యక్షుడు ముచ్చే లింగారెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తునికి తిరుమలేష్, శాలివాహన సంఘం అధ్యక్షులు రాచర్ల రాజేష్, అంబేద్కర్ సంఘము ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్, అక్కినపల్లి రమేష్, గొర్రె విజయ్, గౌడ సంఘం నాయకులు పులి అంజయ్య, కాసరపు మల్లేశం, ముత్యపు పరశురాములు, రెడ్డి సంఘం నాయకులు అల్లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కందడి కిరణ్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు అక్కెనపల్లి కార్తీక్, అక్కెనపల్లి కళ్యాణ్, అక్కినపల్లి అజయ్ కుమార్, అక్కెనపల్లి సురేష్, అక్కెనపల్లి మోహన్ దాస్, అక్కెనపల్లి సాయి, అక్కెనపల్లి సృజన్, చంద్రగిరి గంగయ్య, చంద్రగిరి శ్రీనివాస్, కొట్టేపల్లి నవీన్, తంగళ్ళపల్లి రామ్, పోత్తూరు శంకరయ్య, అక్కనపల్లి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జోయల్ మెక్ కు ఈ అరుదైన గౌరవం గిన్నిస్ బుక్ లో దక్కింది. వివరాలలోకి వెళితే... డిసెంబర్ 1, 2024 లో నిర్వహించిన పియానో వాయించడంలో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలు ఇతనికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్నారు. కీ బోర్డ్ యొక్క సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ప్రపంచ రికార్డు సాధించిన ఈ బృందంలో జోయల్ మెక్ ఉన్నారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో, కృషితో ఇటువంటివి సాధించవచ్చని అన్నారు. జోయల్ మెక్ మాట్లాడుతూ పియానో వాయించడంలో ఎంతో కృషితో, పట్టుదలతో అలాగే మా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో ఇది సాధించానని తెలియజేశారు.



## ఓపెన్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డిఈవో

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 20 నుండి 26 వరకు జరగబోయే ఓపెన్ ఇంటర్, పదవ తరగతి పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు సందర్శించి తనిఖీ చేశారు. పట్టణంలోని ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలను ఆయన సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లో సూపరిండెంట్లు ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# హుజూరాబాద వార్త



## బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి రమేష్ కు సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రమేష్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సంద్యేల వెంకన్న, ఐలయ్య, మొగిలయ్య, డాక్టర్ తడికమల్ల శేఖర్, మాడిశెట్టి వీరన్న, తాళ్లపల్లి అమరేందర్, రాం రాజేశ్వర్, రొంటాల సుమన్, ఇమ్మడి దయాకర్, తొగరు స్వామి, తిప్పారపు భువన చంద్ర, ఏనుగు అశోక్, దాట్ల ప్రభాకర్, వేల్పుల భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర ఈ బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం, ధర్మపురి రోడ్డు బైపాస్, విజయపురి కాలనీలో బుధవారం వజ్ర ఎలక్ట్రానిక్స్ ఈ బైక్ షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, యువ నాయకులు ఎల్ [illegible] ,నాయకులు వాల్లేం మల్లేశం, దయ్యాల మల్లారెడ్డి, చిగుర్ల మల్లయ్య, ఒల్లాల గంగాధర్, గడ్డం లక్ష్మీ ృపతి, బుర్ర శ్రీధర్ గౌడ్, గోడిసెల సిద్దార్థ గౌడ్, గంగిపల్లి శేఖర్, చిగుర్ల భగవాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. సమావేశానికి మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా అరుహులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామ స్థాయి అధికారులకు కార్యదర్శులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఫారూక్, ఎంపిడివో శశికల, ఏవో సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం గూర్చి ప్రత్యేక అధికారి 11 గంటలకు సంబంధిత గ్రామ అధికారులతో రివ్యూ నిర్వహిస్తే రాత్రి 7గంటల వరకు పత్రికా విలేఖరులకు సమాచారం ఇవ్వక పోవడం బాధాకరం.



# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష అన్నారు. ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని, 24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బుధవారం సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ వేణు, వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, అధికారి రాజేందర్, తహసీల్దార్ రామచంద్ర రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవాలను జయప్రదం చేయండి

**రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ కార్యదర్శి కోలేటి దామోదర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కోలేటి దామోదర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణా ప్రజల ఆశయాలను నెరవేర్చే ఏకైక నాయకుడు మాజీ సిఎం కెసిఆర్ అని, తెలంగాణ సర్వతోము ఖాభివృద్ధిని ఆకాంక్షి ంచి, ఎంతో దూరదృష్టితో 25 సంవత్స రాల క్రిందట తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ (టిఆర్ఎస్) పార్టీని స్థాపించారని, ఆ పార్టీ జెండా పట్టుకుని అహోరాత్రులు శ్రమించి, ప్రాణాలను కూడా లెక్కచేయకుండా నిరాహారదీక్షలు చేసి, పదవులను తృణప్రాయంగా త్యజించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. కొత్త రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టి, పది సంవత్సరాల పాటు ఉత్తమ పాలన అంటే ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు రుచి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశ మంతటా విస్తరించాలనే ఆలోచనతో తెలంగాణా రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)ను భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా పేరు మార్చి, పార్టీని యావద్దేశానికి విస్తరించాలనే ప్రయత్నాలు చేశారని, అయితే, కొందరు స్వార్ధపరులు అధికారాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవాలని కుతంత్రం చేసి, అమలుకు వీలుకాని వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చారని అన్నారు. దురాశాపరుల పాలన ఎలా వుంటుందో ఒక సంవత్సరంలోనే రాష్ట్ర ప్రజలకు రుచి చూపించారని, తెలంగాణ రాష్ట్రంలో కొనసాగు తున్న అరాచక పాలన చూసి తెలంగాణ బిడ్డగా మాజీ సిఎం కెసిఆర్ మనసు తల్లడిల్లిపోయిందని, రాష్ట్ర ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేం దుకు మరొకసారి నడుం బిగించి కార్య రంగంలోకి కెసిఆర్ దూకారని, దానికి నాంది ప్రస్తావనగా వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించి, తమ వాణిని ప్రజలకు చేరువ చేయాలని ఆయన సంకల్పించారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, మద్ధతుదారులు, అభిమానులు కృషి చేయాలని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రజలకు

## ఈదురుగాలతో నేల రాలిన వరి మామిడి పంటలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మంగళవారం రాత్రి సమయంలో ఈదురు గాలుల వర్షంతో మండల కేంద్రంతోపాటు చిన్న రాతు పల్లి పెద్ద రాతపల్లి గ్రామాలలో మామిడి వరి మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయి పంటలను బుధవారం మండల మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ పరిశీలించారు పంటలను వ్యవసాయ అధికారులు, ఆర్టికల్చర్ అధికారులతో కలిసి పరిశీలించి నా అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన పంటల వివరాలను స్థానిక ఎమ్మెల్యే విజయ రమారావు దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన రైతులకు ప్రభుత్వ ద్వారా నష్టపరిహారం అందించేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజునవేన సదయ్య నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి హుండీ లెక్కింపు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో గల శ్రీ యోగానంద లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో బోడక సదయ్య మాట్లాడుతూ జాతర ద్వారా హుండీ కి వచ్చిన మొత్తం ఆదాయం 6,36,335 /రూపాయలు 3.700. మిల్లి గ్రాముల బంగారం, 810 గ్రాముల మిశ్రమ వెండి ముడుపులు వచ్చాయని తెలిపారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించిన ఏవో భాస్కర్

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండలం లోని పొత్కపల్లి, శానగొండ, ఇందుర్తి, గూడెం రెవెన్యూ గ్రామ ల పరిధి లో నిన్న ఈదురు గాలులు బాగా వీచుకుంటూ కురిసిన అకాల వర్షానికి వరి పంట నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ తెలిపారు కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పొలాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన పంట నష్టాన్ని తయారుచేసి పంట నష్ట రిపోర్టును ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు రైతులు అధైర్య పడొద్దని క్షేత్ర స్థాయి లో వ్యవసాయ విస్తరణ అధికారులు నష్ట పోయిన పంటల ను సందర్శించి ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తారని ఏవో భాస్కర్ తెలిపారు.

## డైట్ విద్యార్థులు పాఠశాలల పరిశీలన

**ప్రభాత వార్త ఎలిగేడు:**

ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై బుధవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కరీంనగర్ డైట్ పాఠశాలల విద్యార్థులు పాఠశాలలను పరిశీలించారు విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల విద్యా బోధన తీరు తరగతి గదుల పరిశుభ్రత పాఠశాలలో తరగతుల సంఖ్య మూత్రశాలల్లో ఉన్న సదుపాయాలపై పరిశీలించారు దీని వెంట ఎంఈఓ నరేంద్ర చారి ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పిడి సంతోష్ రెడ్డి సిఆర్పి లక్ష్మీ ్మనారాయణలు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త

## చెరువుల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



భూగర్భ జలాల అభివృద్ధికి చేపట్టిన సింగరేణి నీటి బిందువు జల సింధువు కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో జిఎం ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్రీ కార్పొరేట్ సైదులు, జిఎం సివిల్ కార్పొరేట్ సూర్యనారాయణ చెరువుల ఏర్పాటుకై అనువైన స్థలాలను బుధవారం పరిశీలించారు. చెరువులు, కుంటలను అభివృద్ధి చేయడం వల్ల భూగర్భ జలాలు పెరగడం, నీటి నిలువ పెరిగి సకల జీవరాసులకు, జలచరాలకు, పంటలకు, సింగరేణి ఉద్యోగులకు, పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు, సాగునీరు పుష్కలంగా అందుతుందని, అలాగే జల వనరుల పెంపుదల మాత్రమే కాక ఈ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం సివిల్ ధనుంజయ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు కరపత్రాల పంపిణీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ తెలంగాణ ప్లాంట్ గేట్ ముందు బుధవారం కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ ఎన్టీపీసీ యాజమాన్యం తెలంగాణ ప్లాంట్‌లో పనిచేస్తున్న సుమారు 1600 మంది కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధంగా రావలసిన హక్కులను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, వారాంతపు సెలవులు, అలవెన్సులు లాంటి హక్కులు అమలులో జరుగుతున్న లోపాలను సరిచేయాలని, విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినప్పటి నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను యథావిధిగా కొనసాగించాలని, లొకేషన్లలో కాంట్రాక్టు మారిన పాత కార్మికులనే కొనసాగించాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో!! కే.రాజ్‌కుమార్, దండ రాఘవరెడ్డి, ఎండి.యాకూబ్, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు తరలింపు

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో గల లక్ష్మీ ్మ విజన్ కేర్/ఆప్టికల్స్ దగ్గర లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం నుండి కంటిలో పొరలు ఉన్నవారిని బుధవారం చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ కు ఉచిత కంటి శస్త్ర చికిత్సల కోసం తరలించామని నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ తెలిపారు ఉచిత కంటి శస్త్ర చికిత్సల కోసం వెళ్లిన వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, రామినేని నాగరాజు, గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ పల్కపాటి రాజేష్ కుమార్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు రామడుగు మండలం సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వెలిచాల , కొక్కేరకుంట, దేశరాజ్ పల్లి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెదిర వడ్ల కొనుగోలు ప్రారంభించి ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి కట్టింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమమే ప్రధాన ద్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు దేశంలోని రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేశామని, మళ్ళీ ఇప్పుడు తెలంగాణ ప్రజా ప్రభుత్వం 2 లక్షల రూపాయల వరకు ఋణాలు ఉన్న రైతులకు 22 వేల కోట్లతో మాఫీ చేశామన్నారు. కేసీఆర్ అధికారంలో వున్నపుడు వరి వేస్తే ఉరి అన్నాడు కానీ మన ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తూ రైతులకు ప్రోత్సాహకం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గతంలో నియోజకవర్గంలోని రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీరు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు ఏఎంసి చైర్మన్



తిరుమల తిరుపతి సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు వైస్ చైర్మన్ పిండి సత్యం,బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచులు కోల రమేష్, కాద శంకర్, బాలా గౌడ్ , పంజాల శ్రీనివాస్, అనుపురం పరశురాం మార్కెట్ కమిటీ సింగల్ విండో డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**90 శాతంరైతులకు ఋణ మాఫీ చేసిన ఘనత..**

**సిఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం చెల్లిస్తోంది..**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామనియేసంగి సీజన్ లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా ముందస్తుగానే ప్రణాళిక చేసి సాగు నీటిని విడుదల చేసి ఎండిపోకుండా సాగునీరు అందించాము. తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది. ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న వడ్లకు రూ.500 చెల్లిస్తున్నాము. ఎన్నడూ లేని విధంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వెల్లువెత్తింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావొద్దు, కొనుగోలు కేంద్రాలకు రైతును తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాము.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య ,రోమల రమేష్, దోమకొండ మహేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి,రాజ గోపాల్ రెడ్డి ,కర్ర బాపు రెడ్డి,తోటసంధ్య ,రెండ్ల శ్రీనివాస్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అవిఘ్న ఆసుపత్రిలో స్త్రీల వైద్య సేవలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలో గత కొద్ది కాలంగా వైద్య సేవలను అందిస్తున్న అవిఘ్న ఆసుపత్రిలో నూతనంగా స్త్రీల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొని వచ్చారు ఈ మేరకు బుధవారం ఆస్పత్రి లో పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఆపరేషన్ థియేటర్లను ఓపిగదులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు బోడ ఎల్లారెడ్డి బోడ రాకేష్ రెడ్డి లు మాట్లాడుతూ స్త్రీలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని లక్ష్యంతో ఆసుపత్రిలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొని వచ్చామని తెలిపారు ప్రసూతి సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు 24 గంటలు మహిళ వైద్యురాలు అందుబాటులో ఉంటారని తెలిపారు ఈ సేవలతో పాటు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని నియోజక



వర్గంలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీపక్ రెడ్డి డాక్టర్ గ్రీష్మ డాక్టర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు కార్పొరేట్ వైద్యాన్ని గ్రామీణ స్థాయిలో అందించాలని లక్ష్యంతోనే ఆసుపత్రిలో నూతన వైద్య సేవలను ప్రారంభించామని తెలిపారు

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

గంగాధర.ఎస్ఐ.వంశీ కృష్ణ



**గంగాధర..ప్రభాత వార్త** గంగాధర మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు ఫూలే గురుకుల (బాయ్స్) పాఠశాల విద్యార్థులకు పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ..డ్రగ్స్, సైబర్ నేరాలపై, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన ఉండాలని ఆయన అన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. !!

## నేటి యువత ఉద్యోగ సాధనలో విజయం సాధించాలి

మండల తహశీల్దార్ నవీన్ కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త,** నేటి యువత నిర్ణీత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగ సాధనలో విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని మండల తహసీల్దార్ వి నవీన్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన వెనువెంక మాధవి బాబు దంపతుల కుమారుడు సాత్విక్ రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర జిల్లాలో అగ్నివీర్ లో ఉద్యోగం సాధించడంతో ఆ యువకుడిని ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు నిరుపేద కూలి కుటుంబం నుండి ఉద్యోగం సాధించడం హర్షనీయమని అన్నారు నేటి యువత ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కాంక్షి ంచారు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులుగా సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే పట్టుదల సాధన సంకల్పబలం తప్పకుండా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునిగాల సుధీష్ణ సుధాకర్ గౌడ్, వెనువెంక బాబు హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు




## డంపింగ్ యార్డ్ ను మార్చాలని కోరిన ప్రజలు

**స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రామడుగు ప్రభాతవార్త,** మండల పరిధిలోని కొక్కెర కుంట దేశరాజ్ పల్లె గ్రామాలలోని శివారులో కరీంనగర్ కార్పొరేషన్ నుండి వచ్చే వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారని దానివల్ల తీవ్ర దుర్వాసన వచ్చి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆ గ్రామాల ప్రజలు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు మండల పరిధిలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఎమ్మెల్యే రావడంతో సంబంధిత గ్రామ ప్రజలు ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు తెలుపగా తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ పమేలాసపతి తో చరవాణిలో మాట్లాడారు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు వ్యర్థాలను ఆ ప్రదేశంలో వేయకుండా ఆదేశాలు జారీ చేస్తానని కలెక్టర్ తెలిపారు దీంతో కొక్కరకుంట దేశరాజుపల్లె గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త,



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుండగా ఎల్ఎఫ్ కిషన్ ఆధ్వర్యంలో సిబ్బంది చొప్పదండి పట్టణంలోని పెట్రోల్ బంకులు గ్యాస్ గోడౌన్ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమా దాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సందీప్ మనోహర్ సాగర్ లు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని గ్రామాలలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను ఇస్తున్నట్లు పశువైద్యాధికారి శశి కిరణ్ రెడ్డి తెలిపారు. ఈనెల 16 నుండి మే 14 వరకు వేస్తామని తెలిపారు ఈనెల 17 నుండి 19 వరకు ఆర్నకొండ గ్రామంలో 21 న కోనేరుపల్లిలో 23న రుక్మాపూర్ లో 24న రేవెల్లిలో 25న మల్లన్న పల్లిలో 28న పెద్ద కుర్మపల్లిలో 29న దేశాయిపేటలో 30న మంగళపల్లిలో మే 1న చిట్యాల పల్లెలో రెండున రాగం పేటలో ఐదున కొలిమికుంటలో 6, 7 తేదీలలో చొప్పదండిలో 8న భూపాలపట్నంలో 9న వెదురుగట్టలో 10, 12 తేదీలలో గుమ్లాపూర్ లో 13న సాంబయ్య పల్లి లో 14న కాట్నపల్లిలో టీకాలను వేస్తామని పశువైద్యాధికారి డాక్టర్ శశికిరణ్ రెడ్డి తెలిపారు

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- కల్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలోని అర్హులైన 23 మంది లబ్ధిదారులకు 23లక్షల రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మి చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి కింద ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. నిమ్మపల్లి గ్రామంలోని బీరప్ప స్వామి మహోత్సవంలో పాల్గొని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతూ ముందుకు పోఉందని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్ధతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని, మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 50శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు.

**సన్న బియ్యంపై రాజకీయం చేస్తున్న బిజెపి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీపై బిజెపి రాజకీయం చేస్తుందని, కొందరు ఫ్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, బిజెపి వారు పంపిణీ చేస్తే మీ బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ ఫాషా, మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, తహశీల్దార్ వరలక్ష్మి, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు

**- ప్రెస్‌క్లబ్‌ను మరింత ముందుకు తీసుకుపోవడానికి తనవంతు సహకారం అందిస్తా**
**- త్వరలోనే జర్నలిస్లుకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తాం**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- వేములవాడ ప్రెస్‌క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐజెయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ**

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు పని చేస్తారని, అలాంటి పాత్రికేయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ప్రెస్‌క్లబ్ నూతన భవనం (ఐజెయు) ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐజెయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు పాత్రికేయ మిత్రులతో 1987 నుంచి అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆనాడు రుద్రంగి నుంచి వచ్చి వేములవాడలో పాత్రికేయులకు వార్తలను అందించేవాడినని గుర్తు చేసుకున్నారు. మీరు లేనిది తాను లేనని, తన గెలుపులో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రెస్‌క్లబ్‌ను మరింత ముందుకు తీసుకుపోవడానికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. త్వరలోనే



జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని అన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గత పాలకులు ఎమ్మెల్యే పదవీని వారి హోదా కోసం వాడుకున్నారని అన్నారు. వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధికి తాను సాయశకుస్తాల కృషి చేస్తున్నానని, త్వరలోనే వేములవాడ ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజన్న భక్తుల మనోభావాలు పాటిస్తూ ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రెస్ అకాడమీ చైర్మన్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను తెలంగాణ స్టేట్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు అద్దాల మండపంలో ఆశీర్వదించగా, ఈవో వినోద్ లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట స్థానిక జర్నలిస్టులు, ఆలయ ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, గొట్టం గిరి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని గ్రంథాలయాన్ని బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుందని, ఉద్యోగాలకు సన్నద్ధమై ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని సూచించారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చందుర్తి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో 42 మంది లబ్ధిదారులకు 42 లక్షల రూపాయల కల్యాణ లక్షి ్మ, చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కు లను ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగ డాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు,రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు, భారతదేశ చరిత్రలో సన్నబియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు, ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పీటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, మహేందర్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఎగోలపు శ్రీనివాస్, గొట్టే ప్రభాకర్, పులి సత్యం, సంతపురి బాలు, దూది శ్రీనివాసరెడ్డి, బాణాల రవీందర్ రెడ్డి, వట్టిమల రవి, ఎనగంటి శంకర్, గసికంటి ప్రభాకర్, సాయి లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## బండపల్లి లో పోషణ పక్వాడ్

**చిన్నారులకు పుట్టినరోజు.. అన్నప్రాసన**

**చందుర్తి ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం బండపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉన్నారులకు పుట్టినరోజు, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు, గర్భిణీలకు బాలింతలకు ఐసిడిఎస్ ప్రాముఖ్యత, 1000 రోజుల ప్రణాళిక పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల, గర్భవతులు, బాలింతల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు, పోషణ పక్వాడ్ కార్యక్రమం ఈనెల 22వ తేదీ వరకు జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ,జి, రేణుక గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## విద్యుత్ హెల్పర్‌ను పరామర్శించిన సెస్ అధికారులు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో సెస్ సంస్థలో విద్యుత్ హెల్పర్గా విధులు నిర్వహిస్తున్న నరేష్ ప్రమాధవశాత్తు మంగళవారం సాయంత్రంవిద్యుత్ స్థంభంపై నుండి కింద పడి గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరేషన్ను బుధవారం సెస్ అధికారులు పరామర్శించారు. ఈసందర్భంగా సెస్ ఎఈ కుమారస్వామి మాట్లాడుతూ రుద్రంగిలో విద్యుత్ స్థంభంపై నుండి కింద పడిన విద్యుత్ హెల్పర్ నరేష్కు సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంచొరువతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందన్నారు. ప్రమాధవశాత్తు విద్యుత్ స్థంభంపై నుండికింద పడిన విద్యుత్ హెల్పర్ నరేష్కు వైద్య ఖర్చుల నిమిత్తం సెస్ సంస్థ పూర్తి బాద్యత తీసుకుంటుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ఎఓ శ్రీనివాసరెడ్డి, డీఈ సుబ్బరెడ్డి, ఎఎఓ జగదీష్ లు పాల్గొన్నారు.

## నేడు రాజన్న ఆలయ అభివృద్ధిపై సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి నేపథ్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన దేవస్థానం చైర్మన్ గెస్ట్ హౌస్ నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. సమావేశానికి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, దేవాదాయ శాఖ కమిషనర్, విటిడిఎ వైస్ చైర్మన్, సిఈవో ఈ.శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆర్కిటెక్ట్స్, స్థపతులు, సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొని, సమావేశం అనంతరం రాజన్న దేవస్థానంను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు.

## కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన జొర్రిగ రాజేశ్వరీకి లక్ష రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కు, గడ్డం రాజేశంకు 60వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు, గురుక ఎల్లయ్యకు 30వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు, జొర్రిగ నర్సవ్వకు 5వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం వారికి చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న సందర్భంగా లబ్ధిదారులు సిఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ ఫాషాకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల వద్ద వసతులేవి?

**డిఆర్డిఏ అధికారి పరిశీలించి కనబడని టెంటు**

ప్రభాతవార్త-ఎలిగేడు:



గ్రామాల్లో ఉపాధి లేని కూలీలకు పని కల్పించాలని ఉద్దేశంతో పార్లమెంటులో ఒక చట్టాన్ని తీసుకువచ్చి కూలీలకు ఉపాధి కల్పిస్తున్న అధికారుల నిరక్ష్యంతో ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపణలు ఉన్నాయి బుధవారం డిఆర్డిఏ అధికారి ధూళికట్ట లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన వద్ద టెంటు లేకపోవడంపై అధికా రుల నిరక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు మంచినీరు సేద చేసుకోవడానికి టెంటు కూలీలకు చిన్న దెబ్బలు తగిలిన వడదెబ్బ తగిలిన వైద్యం అందించడానికి ప్రాథమిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయవలసిన అధికారులు పని స్థలాల్లో ఎలాంటి మోలిక సదుపాయాలు కల్పించడం లేదనే వాదనలు బలంగా ఉన్నాయి గ్రామాల్లో ఉపాధి హామీ పనుల తీర్మానాలు ఒక వద్ద ఉంటే పనులు వేరే వద్ద చేపిస్తున్నారనే వాదనలు ఉన్నాయి దూళికట్ట గ్రామంలో ఉపాధి హామీ మట్టిని ఓ రైతు అమ్ముకున్నట్లు విశ్వాసనీయ సమాచారం రాత్రి రాత్రి జెసిబి ద్వారా ట్రాక్టర్లతో ఇదే గ్రామంలో మట్టి ట్రిప్పులు పోసి డబ్బులు వసూలు చేసిన అధికారుల దృష్టికి రాకపోవడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి ఉపాధిహామీ పనులను పర్యవేక్షించవలసిన అధికారులు తూతూ మంత్రంగా పరిశీలించడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు ఒక జిల్లా స్థాయి అధికారి పనులను పర్యవేక్షించే సమయంలో కూలీలకు మోలిక సదుపాయాలు కల్పించలేదని

## దెబ్బతిన్న పంటను పరిశీలించి బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ని జీలకుంట పోత్కపల్లి, శానగొండ, బయమ్మపల్లి, ఇందుర్తి గ్రామాల్లో నిన్న రాత్రి కురిసిన వడగళ్ళ వాన ప్రభావం తో నష్ట పోయిన వరి మొక్కజొన్న పంటలను సమీక్షించిన పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షం తో నేలపాలు కావడం జరిగిందని పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం పడి రైతుల పొట్టకొట్టిననట్టు కావడం దురదృష్టకరం అన్నారు తక్షణమే నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలనివారు డిమాండ్ చేసారు అదేవిధంగా ఏవో !!ఏ ఈ ఓ లతో మాట్లాడిన సంజీవ రెడ్డి దాదాపు 500 వందల ఎకరాల్లో పంట నష్ట జరిగిందని వడగళ్ళ వానతో సీడ్ పంటలు వేసినటువంటి రైతులకు ఆదిలాబాద్ జిల్లా లో సీడ్ ఆర్గనైజర్స్ ఎకరానికి యాభై వెల రూపాయలు ఇస్తున్న విదంగా పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండలం తోపాటు అన్నీ మండలాల్లో ఇవ్వాలని లోకల్ వరిపంటలు ఇంకా చాలా రకాల పంటలు దెబ్బతినడం జరిగిందని నష్టపోయిన ప రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక వెంటనే పంపి వారికీ నష్ట పరిహారం వచ్చే లా చూడాలని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దాత రాకేష్ పటేల్ ఎర్రవెల్లి అనిల్ రావు పుల్లూరి



పృథ్వీ రాజ్ చర్లపల్లి రాజు తజ్ ఉద్దీన్ పుల్ల సదయ్యా భూషణవేణి సత్యం రవీందర్ బిక్షపతి రమేష్ నరసింహా చారి భాస్కర్ రెడ్డి అగ్గి శ్రీనివాస్ కుక్కలా మహేందర్ మధునయ్య ఐలయ్య పులి కొమురయ్య మీడుదూల రాజు మనోహర్ సతీష్ వినయ్ సాయి కృష్ణ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి కుమారుడు వినయ్ రెడ్డి, మోనిక రెడ్డి, వివాహ వేడుకలకు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం కరీంనగర్ లోని వసుద కన్వెన్షన్ లో జరిగిన వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట మందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ రమా సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పరుషవేన మోహన్ యాదవ్, ఒడ్నల శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన డిఆర్డిఏ అధికారి

ప్రభాత వార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న రోడ్డు పనులను పెద్దపెల్లి డిఆర్డిఏ అధికారి కాలాందిని పరిశీలించారు ఉపాధి హామీ కూలీలకు పని స్థలాల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు వీరి వెంట ఎంపీడీవో భాస్కరరావు ఏపీఓ సదానందములు ఉన్నారు.



## ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-సమస్యలపై రైతులు 08728224045 నెంబర్‌కు సంప్రదించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోనె సంచులు, లారీల ట్రాన్స్‌పోర్టు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్‌కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని, రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు, సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728224045కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అదనపు కలెక్టర్ మాజీ కార్పొరేటర్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

టియుఎఫ్ఐడిసి కింద రామగుండం కార్పొరేషన్‌కు మంజూరై 100 కోట్ల నిధులలో 3వ డివిజన్‌కు కేటాయించిన నిధులతో వెంటనే డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ నగర ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీకి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న ఇంత వరకు మూడవ డివిజన్‌లో ఒక్క రూపాయితో కూడా అభివృద్ధి పని చేపట్టలేదని, కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌లలో 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు నడుస్తుండగా, 3వ డివిజన్‌లో మాత్రం ఇంత వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం లేదని తెలిపారు. వెంటనే అభివృద్ధి పనులను చేపట్టాలని కోరగా, అడిషనల్ కలెక్టర్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ స్పందించి అభివృద్ధి పనులను ప్రారంభించాలని ఈఈ రామన్‌ను ఆదేశించారని తాజా మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ తెలిపారు.

# మంథని వార్త

## వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే వడదెబ్బ బాధితులకు 4 లక్షల పరిహారం

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

మంథని రూరల్, ప్రభాతవార్త:



మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన వ్యవసాయ కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలకు 4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి జీవో జారీ చేసిందని ఎక్స్‌గ్రేషియా 4 లక్షలు కాకుండా పదిలక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు కూలీల డబ్బులు ఇవ్వలేదని వెంటనే విడుదల చేసి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

-సంకటాలు తొలగించే సంకట హర చతుర్థి

మంథని ప్రభాతవార్త:



శ్రీ విశ్వావసు నామ సంవత్సరము చైత్ర మాసం కృష్ణ పక్షం బుధవారం రోజున సంకష్ట హర చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. దేవతలలో ప్రథమంగా పూజలందుకునే గణనా థుని పూజిస్తే అంతా శుభం జరుగు తుంది. అలాంటి గణపతి ని సంకష్ట హర చతుర్థి రోజున దర్శించుకుంటే దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలన్నీ తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం ఎంతో శుభ దాయకం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి బుద్ధి సమేతంగా కొలువుతీరిన మహా గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం చతుర్థి యొక్క ప్రత్యేకత. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళుగాని, ఫలములు గాని నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు. ఈ రోజున రాత్రి 9.24 నిమిషములకు చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్ష ప్రాధాన్యత. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఎండపల్లి, ప్రభాతవార్త: మండలకేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,గన్ని బ్యాగ్స్, హామీల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వీరి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, పీసీసీ కార్యవర్గ సభ్యులు



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు గెల్లు శ్రీనివాస్, రైతు సోదరులు, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్**

గొల్లపల్లి ప్రభాతవార్త : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బం దులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతు లు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ డా. సుంకిసాని రాజ సుమన్ రావు, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, తహసీల్దార్ వరందన్, వ్యవసాయ అధికారి కరుణ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,ప్యాక్స్ సీఈఓ సుధాకర్ రావు, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు,కొక్కుల జెలెందర్, తిరుపతి, ఫాక్స్ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్ లు,నాయకులు మార్కెట్,ఫాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుబాయిలో యువకుడు హత్యకు గురవడం బాధాకరం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త: ఉపాధి కోసం దుబాయి వెళ్లిన యువకుడు హత్యకు గురవడం బాధాకరమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన ధర్మపురి మండలం ధర్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ పాకిస్తాన్ కు చెందిన యువకుడి చేతిలో హత్యకు గురికాగా , మృతుని కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలిసి బుధవారం ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మృతుడి కుటుంబానికి తక్షణ సాయం కింద తమవంతుగా రూ. 10 వేలు సాయం అందించారు. ఇండియన్ ఎంబసీ అధికారులతో మాట్లాడి శ్రీనివాస్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని అలాగే ఎన్నారై పాలసీ ద్వారా ప్రభుత్వం ద్వారా రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా త్వరగా అందేలా చూస్తామని



మృతుడి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్ ,జక్కు రవీందర్, వేముల రాజేష్ తదితరులున్నారు.

# గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి ,ప్రభాతవార్త:



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో బుధవారం అర్చకులు, వేద పండితులు అభిషేక నిర్వహిం చారు. అలాగే హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి ,శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ ,దేవస్థానం ఈవో శ్రీనివాస్ , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజును పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్,బీజేపీ సీనియర్ నాయకులు ఏ సి ఎస్ రాజు ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో శాస్త్ర చికిత్స తదుపరి బుధవారం ఏసిఎస్ రాజు నివాసంలో వారిని కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ ,వారి వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, యువ నాయకులు ఎల్ కార్తికేయ , నాయకులు వాల్లేం మల్లేశం, దయ్యాల మల్లారెడ్డి, ఒల్లాల గంగాధర్, గడ్డం లక్ష్మీపతి, బుర్ర శ్రీధర్ గౌడ్, గోడిసెల సిద్ధార్థ గౌడ్, గంగిపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అక్రమిస్తే కఠిన చర్యలు

ధర్మారం ప్రభాతవార్త: ధర్మారం మండల కేంద్రం లోని ప్రభుత్వ భూమి సర్వే నెం.476 లో



భూ అక్రమ దారులను గుర్తించి నాలుగు ప్రదేశములలో వారి యొక్క తాత్కాలిక నిర్మాణాలను జెసిబి ద్వారా తొలగించి మొత్తం విస్తీర్ణం 0.24 గుంటలు ప్రభుత్వ స్వాధీనం లోనికి తీసుకోనైనది. ఇట్టి భూమిలో రక్షణ నిమిత్తం కంచే ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ఎంతటి వారినైనా సహించేది లేదని చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోబడును. ఇట్టి కార్యక్రమములో మండల గిర్దవార్ వరలక్ష్మి, నవీన్ మరియు రెవెన్యూ సిబ్బంది సాగర్, రాజయ్య, కర్ణకార్, తిరుపతి పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**-సిడిపిఓ వీరలక్ష్మి**

గొల్లపల్లి , ప్రభాతవార్త:



ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మల్యాల సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. పోషణ పక్షంలో భాగంగా మండలంలోని తిరుమలాపూర్ అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం చిరుధాన్యాలను ఉపయోగించిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జానకి, చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ సామల రాజేశం, అంగన్వాడి టీచర్లు లాల్ బి,లలిత,హరిత, ఏఎన్ఎం లక్ష్మి,మోనిక,ఆశ వర్కర్లు ఉమ,మంగ ఆయాలు రాజవ్వ,రజిత,రమ్యశ్రీ పాల్గొన్నారు

## గావ్ చలో,బస్తీ చలో బిజెపి కార్యక్రమం

ఎండపల్లి, ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా గావ్ చలో ,బస్తీ చలో కార్యక్రమం మండలంలోని ఉండేడ గ్రామంలో బిజెపి ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హన్మంతరావు అధ్వర్యం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు ముఖ్య అతిధిగ పాల్గొనిబిజెపి కార్యకర్త గంధం నారాయణ ఇంట్లో సామూహిక భోజనం చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి అందరూ సమానమే కులం అనే స్థానం ఉండదూ అని కుల వర్గ బేద అభిప్రాయాలు లేకుండ అందరినీ కలుపుకొని పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి పదవులు ఇస్తుందని తెలిపారు జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్ ,మండల ఉపాధ్యక్షులు కట్కూరి వెంకటేష్ , ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు మెట్టపల్లి సాగర్,మండల కార్యదర్శులు ఎనగంటి రమేష్, రాగుల తిరుపతి , భూత్ అధ్యక్షలు కొయ్యాడ రజనీకాంత్, కొమ్ము శ్రీ కాంత్ , కట్కూరి రాజు, కార్యకర్తలు వ్యాళ్ల సాగర్ రెడ్డి ,అంజయ్య , శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి**

ఎండపల్లి. ప్రభాత వార్త: బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట ప్రయాణ ప్రాంగణం వద్ద జేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీరెడ్డి మహేందర్ రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రంను ప్రారంభించి అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, మండలానికి సమీపంలో ఉన్న కొత్తపేట మీదుగా నిత్యం పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల కోసం ప్రజలు బాటసారులు వస్తుంటారని, ప్రయాణికులు ప్రయాణాలు చేస్తుంటారని వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో మెగా హెల్త్ క్యాంప్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డ్స్ తోపాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఈ మెగా వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్, మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్, సైకియాట్రిస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్



ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. డాక్టర్ల సూచన మేరకు షుగర్, ఈసిజి, 2డిఇకో, సిఎఫ్‌టి, కంటి, దంతాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలనే విషయంపై స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి వివరించారు. సిపి కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బంది ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు... వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, ముఖ్యంగా సిబ్బంది విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు ఉన్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతోపాటు రోజు వారి జీవితంలో ఆహరపు అలవాట్లలో మార్పు అవరసమని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటే శాంతి భద్రతలు పరిరక్షణతోపాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని తెలిపారు. సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సి న బాధ్యత అధికారులకు ఉందని, ఈ వైద్య శిబిరంకు ఆసుపత్రుల యాజమాన్యాలకు, వైద్యులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, ఎసిపి మల్లారెడ్డి, ఎఆర్ ఎసిపి ప్రతాప్‌తోపాటు ఎసిపిలు, ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ**

**-వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్**

**-సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ కమిషనర్**

సిరిసిల్ల బ్యూరో , ఏప్రిల్ 16, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జిల్లా కలెక్టర్ మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షి ంచాలని, ఆడపిల్లలు భ్రుణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిం చాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజి స్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహిం చాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పని సరని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది మరియు మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరాలకు అనుగుణంగా స్పెషలిస్ట్ డాక్టర్లను ఎప్పటికప్పుడు నియమిం చుకోవాలని, ప్రతి వ్యాధికి సంబంధించి అవసరమైన మందులు పూర్తి స్థాయిలో ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని, అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న డ్రగ్స్ వివరాలపై వైద్య సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని, అందుబాటులో ఉన్న డ్రగ్స్ ను మాత్రమే రోగులకు ప్రిస్క్రైబ్ చేయాలని, రోగులు అనవసరంగా బయట ప్రైవేటుగా మందులు కొనాల్సి న అవసరం రావద్దని సంచాలకులు తెలిపారు. డ్రగ్స్ స్టాక్ వివరాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, డా. లక్ష్మీ నారాయణ, డా. పెంచలయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు ,వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ ఉద్యోగాల్లో డిల్లీ డిఫెన్స్ అకాడమీ నంబర్ వన్

**ఛైర్మెన్ కొత్త సతీష్ రెడ్డి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

మార్చి 27న వెలువడిన ఇండియన్ ఆర్మీ ఫలితాల్లో జిడి క్లర్క్ టెక్నికల్ విభాగంలో విభాగంలో 113 మంది విద్యార్థులు,,అదేవిధంగా ఇండియన్ నేవి ఫలితాల్లో ఎస్ఎస్ఆర్. విభాగంలో 16 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మొత్తం 129 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందనీ కరీంనగర్ డిల్లీ డిఫెన్స్ అకాడమి,జూనియర్ కాలేజీ ఛైర్మెన్ కొత్త సతీష్ రెడ్డి తెలిపారు..బుధవారం రేకుర్తి డిల్లీ డిఫెన్స్ అకాడమీలో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు..యువతలో డిఫెన్స్ ఉద్యోగాలపైన ఒక అవగా హన ఏర్పరచి వారిలో జాతీయ భావాలను పెంపొందిస్తూ వారికి అత్యుత్తమైన శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఎక్కువ సం ఖ్యలో మా అకాడమీ ద్వారా ఆర్మీ,నేవి, ఎయిర్ ఫోర్స్, సీఆర్పీఎఫ్, సీఐయస్ ఎఫ్,బిఎస్ఎఫ్ లలో ఉద్యోగాలు సాధించడం జరుగు తుందన్నారు.. మారుతున్న అభ్యర్థుల ఎంపిక విధానానికి అనుగుణంగా విద్యార్థులను శారీరకంగా, మానసి కంగా పరీక్షలలో వచ్చే ప్రశ్నల స్థాయిలపై అవగాహన పెంపొందిస్తూ ప్రతిరోజు పరీక్షలు నిర్వహిస్తున్నని చెప్పారు.అదేవిధంగా ప్రతివారం గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తూ తొందరగా ఉద్యోగాలు సాధించే విధంగా తోడ్పడుతున్న అధ్యాపకులకు, పీఈటీలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. డిఫెన్స్ నుండి వెలువ డుతున్న ప్రతి నోటిఫికేషన్ లో డిల్లి డిఫెన్స్ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు సాధించి, తెలంగాణలోనే నంబర్ వన్ డిఫెన్స్ అకాడమీగా ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిలిచిం దన్నారు..ఈ విద్యా సంవత్సరం నుండి అమ్మా యిలకి కూడా సపరేట్ క్యాంపస్ లో కోచింగ్ ప్రారంభించడం జరిగిందన్నారు.ఇంటర్‌తో పాటు డిఫెన్స్ ఉద్యోగాలకు,డిగ్రీతో పాటు డిఫెన్స్ ఉద్యోగాలకు అడ్మిషన్లు జరుగు తున్నా యన్నారు. లక్ష్య సాధనాల్లో ఢిల్లీ డిఫెన్స్ అకా డమీ మీతో పాటుగా ఉంటూ మిమ్మల్ని విజ యాలకు చేర్చ డంలోకృషి చేయ డం జరుగుతుందన్నారు.తల్లిదండ్రులు, అధ్యా పక బృందం,సిబ్బంది పాల్గొని ఉద్యోగాలు సాధించిన

**కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా**

# 25 మంది గర్భిణీలకు సీమంతాలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ ఫక్షత్సా వాలలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐసిడిఎస్ అధికారులు హుజురాబాద్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన పోషణ జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై పోషణ పఖ్వాడలో భాగంగా 25మంది గర్భిణీలకు కలెక్టర్ తాను తల్లిగా, తండ్రిగా, తోబుట్టువుగా మారి పండ్లు, ఫలాలు, పసుపు, కుంకుమలు అందజేసి ఘనంగా సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోషణ్ పఖ్వాడాలో భాగంగా ఈ నెల 22వ తేది వరకు పోషకాహార ప్రాదాన్యతలను తెలిపే కార్యక్రమాలు అంతట నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్కడ ఏర్పాటు చేసిన పోషణ జాతరలో భాగంగా పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, చేతుల పరిశుభ్రత, మిషన్ భగీరథ, నీటి ప్రాదాన్యత వంటి ప్రయోగం వంటివి కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రీస్కూల్ సర్టిఫికెట్లను అందజేసారు. అంగన్వాడీ చిన్నారులు, పాఠశాలు విద్యార్థులు ఏర్పాటు చేసిన కూరగాయల సంతను (అంగడి) పరిశీలించి, వారి నుండి కలెక్టర్ స్వయంగా కలెక్టర్ కొనుగోలు చేయడం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పిడి వేణుమాదవ్, డిప్యూటి డిఎం ఆండ్ హెచ్‌వో చందు, తహసిల్దార్ కనకయ్య, ఎంపిడివో సునీత, సిడిపిఓ సుగుణ, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, మెప్మా డిఎంసి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, రమా, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయునీ, ఉపాద్యాయులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదు

**-కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోల్లలో జాప్యం తగదని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మండలం లోని ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని,ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే పంపాలని అన్నారు.అలాగే ఎప్పటికప్పుడు ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని,కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు.భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు,తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం తరచూ పరిశీలించాలని,ఎలక్ట్రికల్ తూకం మిషన్‌ను ఎప్పటికప్పుడు సరి చూడాలని,ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ లకు అందుబాటులో తాటి పత్తర్లు,తాగునీరు ఉండేలా చూడాలన్నారు.కే ంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని,కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని, గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 2300 మద్దతు ధర ఉంటుందని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్,డిఆర్డిఓ పిడి రఘువరన్, జిల్లా కో కోపరేటివ్ డి సి ఓ మనోజ్ కుమార్,తహశీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి దీపిక, ఆర్ ఐ ఉమేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీకి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:




మల్క కొమురయ్య ఉపాధ్యాయు ఎమ్మెల్సీగా ఎన్నికైన మొదటి సారి పెద్దపల్లి జిల్లాకు వచ్చిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు, వన్ నేషన్, వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ సొమారపు లావణ్య శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో మనోబలమని, అభివృద్ధికి ఎంతో దోహదం పడుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న గవర్నమెంట్ స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, మౌలిక వసతుల కల్పించడానికి ఎన్టీపీసీ, సింగరేణి సిఎస్ఆర్ నిధులు సద్వినియోగం అయ్యేలా కృషి చేయాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుల్వ లక్ష్మి ్మనర్సయ్య, మహావాది రామన్న, అడ్వకేట్ చంద్ర శేఖర్, మండల అధ్యక్షులు నవీన్, చుక్కల రాములు, బూడిద రమేష్, కొమ్మ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడా

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ప్రాజెక్ట్ జనగామ సెక్టార్ పరిధిలోని గణేష్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగంగా గర్భిణులకు శ్రీమంతాలు, 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్ వైజర్ సరస్వతి హాజరై గర్భిణీలకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. అకాడమిక్ విద్యా సంవత్సరం పూర్తయిన సందర్భంగా పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే బాల మేళా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎ.రమాదేవి, శశిరేఖ, షబాన, రజిత, కౌసల్య, ఆయాలు సరిత, మంగ తదితరులున్నారు.

## ఎంపీహెచ్ఏ నియామాక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కు హెల్త్ ఉద్యోగుల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎం పీ హెచ్ ఏ (మహిళా) రెగ్యులర్ రిక్రూట్మెంట్ లో జరిగిన వ్రాత పరీక్ష అనంతరం జరుగాల్సిన నియామాక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలనీ తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ణాటి సాయిరెడ్డి, గాండ్ల మధురిమలు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మెడికల్, పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 1 రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ రిక్రూట్ మెంట్ విషయమై ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్. వి కర్ణన్, ఎం హెచ్ ఎస్ ఆర్ బీ బోర్డ్ చైర్మన్ గోపీకాంత్ రెడ్డి లను కల్సి పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశామని రాష్ట్ర మహిళా ఏఎన్ఎం ల సంఘం నాయకురాలు గాండ్ల మధురిమా తెలిపారు.ఈ సందర్బంగామధురిమా మాట్లాడుతూ గత డిసెంబర్ లో జరిగిన వ్రాత పరీక్ష ఫలితాల విషయంలో ప్రభుత్వం పలు అంశాలను పరిశీలించలన్నారు. 2018 రిక్రూట్మెంట్ లో రెగ్యులర్ అయి న 150 మంది మళ్ళీ పరీక్ష రాసిన వారికీ ప్రభుత్వం వేయిటెజ్ మార్కులు నిలిపివేయాలన్నారు. గత నవంబర్ నెలలో వైద్య ఆరోగ్యశాఖా మంత్రి కాంట్రాక్ట్ ఏఎన్ ఎం లతో జరిగిన సమావేశం లో ఇచ్చిన మాట ప్రకారం కొత్త గా శాంక్షన్ ఇస్తామన్న 332 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి పర్మిషన్ తెప్పించాలనీ కోరారు. నియామాక ప్రక్రియ పూర్తి చేసేనాటికి ఖాళీలన్నీ ఇదే రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలనీ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చామని మధురిమ అన్నారు.సాధ్యమైనంత త్వరితగతిన నియామక ప్రక్రియ పూర్తిచేయాలని ఆమే ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, మధురిమ, శైలజ, రాజశ్రీ, చిలకమ్మ,లక్ష్మి ్మ కాంత, కవిత,విజయ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ , క్లబ్ ఆధ్వర్యంలో వైద్య కళాశాలకు దేహదానం

ఓదెల ప్రభాతవార్త:




సదాశయ ఫౌండేషన్, సుల్తానాబాద్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన 95 సంవత్సరాల వయసు గల జీగురు ఓదెలు అనే వ్యక్తి వృద్ధాప్య కారణంగా మరణించడంతో తండ్రి ఆశయం మేరకు అతని కుటుంబ సభ్యులు పార్థివ దేహాన్ని ప్రతిమ వైద్య కళాశాల, నగునూరు ఆసుపత్రికి పార్తివదేహాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శరీర అవయవ దాన అవగాహన సదస్సులో సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు మాట్లాడుతూ శరీరం మట్టిలో వృధాగా కలవకుండా సమాజ హితంతోపాటు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు స్వచ్ఛందంగా అందజేయడానికి వారి ఆశయం మేరకు కుటుంబ సభ్యులు ఏకమై తీసుకున్న ఈ నిర్ణయం స్పూర్తి దాయకమని వారన్నారు మృతుని కుటుంబ సభ్యులను అభినందించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వైద్య కళాశాల ప్రతినిధులు మృతదేహం స్వీకరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు తాడూరి కర్ణాకర్ ,యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు జంగం కొమురయ్య క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, కోశాధికారి పూసాల సాంబమూర్తి, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మ చారి, క్యాతం మల్లేశంతో పాటు ఆసుపత్రి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర ఈకో మోటార్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని ధర్మపురి రోడ్‌లో జగిత్యాల పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చెట్టే భార్గవ్ వజ్ర గ్రీన్ ఇండియా ఈకో మోటర్స్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల। శ్రీ చైతన్య విద్యార్థుల ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ లో అద్భుత విజయాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

202425 సంవత్సరానికి గాను ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ తుది దశ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, జగిత్యాల1 బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 139 బహుమతులు గెలుచుకున్నారు.గ్రాండ్ ప్రైజ్ (ల్యాప్‌టాప్): 1 1వ బహుమతి (టాబ్): 1 2వ నుండి 5వ స్థాయిల వరకు స్పెషల్ ప్రైజులు: 9 కన్సోలేషన్ బహుమతులు: 46 గోల్డ్ మెడల్స్: 76 !!
1వ మరియు 2వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక బహుమతులు: 8విజేతల కు బహుమతులు అందజేశారు ఈ విజయాన్ని గౌరవిస్తూ డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్యా , చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , ఏజీఎం ఎమ్ రాజు, ప్రిన్సిపల్ సచిన్, కోఆర్డినేటర్ నాగరాజు, మమత, డీన్ శ్రీనివాస్, కిరణ్ , స్వాతి విద్యార్థులను అభినందించారు.ఇది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే విజయం. ఈ ఘనత సాధనలో భాగస్వామ్యం అయి, టీచర్లు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ సోమన్ పల్లి గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 15 నుండి మే నెల 14 వరకు జరిగే ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున 101 తెల్ల జాతి పశువులకు 81 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ హాజరయ్యారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష ్మతి సూక్ష ్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో కల్లెడ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసుపావని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ గంగాధర్ ఆఫీస్ సబార్డినేట్స్ అనిత గంగయ్య రాములు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై దాడులను ఆపాలి

### ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

### ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ మల్లన్న

### జగిత్యాలలో కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే ప్రయత్నాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిపికొట్టాలని ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న పిలుపునిచ్చారు.అలాగే దండకారణ్యంలో ఆదివాశిలపై దాడులను వెంటనే అపాలని మల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జగిత్యాల కేంద్రంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20 న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మల్లన్న మాట్లాడుతూఅడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక, మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు.ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష ్మణ్, సిపిఐ ఎమ్మెల్యే, సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామిలు పాల్గొంటున్నారని మల్లన్న తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, టీ జే ఏ సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజమల్లయ్య, ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ, ఏ ఐ టీ యు సి జగిత్యాల టౌన్ ఇంచార్జి సిపిఐ నాయకులు వెన్న మహేష్, భారత్ బచావో జగిత్యాల జిల్లా నాయకులు పిట్టల నారాయణ,మేడి రాజగౌడ్,ఎండి ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.